Page-1_Layout 1 04-09-2024 08:21 Page 1

www.prajanaava.in

Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 08 | వెల రూ.5.00

Published from: Karimnagar, Circulated to: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad

హైదరాబాద్ | సంపుటి: 2 | సంచిక: 83 | బుధవారం | 4 సెప్టెంబర్ 2024

ప్రజానావ
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న
ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
☎ : 99484 33277 / 7288825681



## వరదబాధితులకు ఆహారం, నీరు

- నిరంతరంగా శ్రమిస్తున్న ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు
- సహాయక చర్యలపై చంద్రబాబు పర్యవేక్షణ

.. వివరాలు 3లో



# 2వేల కోట్లు తక్షణ సాయం ఇవ్వండి

- వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించండి
- కేంద్రాన్ని మరోమారు కోరిన సీఎం రేవంత్
- మహబూబాబాద్ వరద ప్రాంతాల్లో పర్యటన
- వరదనష్టంపై అధికారులతో సమీక్ష
- జిల్లాల్లోనూ ఆక్రమణల తొలగింపునకు హైడ్రా

**మహబూబాబాద్, ప్రజానావ**

కేంద్రం వరదలను జాతీయ విపత్తుగా గుర్తించి 2వేల కోట్లను తక్షణ సాయంగా అందించాలని సిఎం రేవంత్ రెడ్డి కోరారు. వరదనష్టం భారీగా ఉందని, 5300 కోట్ల వరకు ఉంటుందని అధికారులు అంచనా వేశారని అన్నారు. దీనిపై ఇప్పటికే కేంద్రానికి లేఖ రాశానని, జాతీయ విపత్తుగా గుర్తించాలని కోరానని అన్నారు. మహబూబాబాద్ జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదైందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. జిల్లాలో పర్యటించిన ఆయన.. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్కతో కలిసి వరదలపై సమీక్ష నిర్వహించారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... అనంతరం మహబూబాబాద్ జిల్లాలో వాటిల్లిన నష్టాలపై కలెక్టరేట్ లో సమిక్ష చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో నలుగురు మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. దాదాపు 30వేల ఎకరాల్లో పంటనష్టం వాటిల్లిందని వెల్లడించారు. సహాయచర్యల్లో నిరంతరం పనిచేసిన రెవెన్యూ, పోలీసు సిబ్బందిని అభినందించారు.

మిగతా 4 లో





## మనసున్న హీరోలు

- వరద బాధితులకు అండగా సినీ ప్రముఖులు
- కోటి విరాళం ప్రకటించిన జూనియర్ ఎన్టీఆర్
- బాలకృష్ణ సాయం కోటి
- 5లక్షలు ప్రకటించిన నటుడు విష్వక్ సేన్
- 50లక్షల సాయం ప్రకటించిన నిర్మాత రాధాకృష్ణ

ఒక రోజు వేతనం 130 కోట్లను అందించిన ప్రభుత్వ ఉద్యోగులు

మిగతా 2 లో



4 లో..

## తెలంగాణ విద్యా కమిషన్ ఏర్పాటు

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

## పువ్వాడ వాహనంపై రాళ్లదాడి


.. వివరాలు 4లో



## త్వరలోనే కేంద్ర బృందం పర్యటన

- మృతుల కుటుంబాలకు 50లక్షల పరిహారం ఇవ్వాలి
- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్

2 లో..



## సెబీ చీఫ్‌కు జీతం

ఐసీఐసీఐ బ్యాంక్ తీరుపై కాంగ్రెస్ ప్రశ్నలు

.. వివరాలు 3లో

- ఆక్రమణల వల్లే వరదల విపత్తు
- సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్‌ల ప్రకారం కూల్చివేతలు
- కేంద్ర సాయం కోసం ప్రధానిని కలుస్తా
- ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం
- పువ్వాడ ఆక్రమణలపై హరీష్ స్పందించాలి
- ఖమ్మంలో మీడియాతో సీఎం రేవంత్

2 లో..



## చరిత్రలో కనీవినీ ఎరుగని ఉపద్రవం



4 లో..

## పరామర్శకు వెళ్లిన వారిపై దాడులా

- ఖమ్మం ఘటనపై చర్యలు తీసుకోవాలి
- మంత్రుల తీరుపై మండిపడ్డ జగదీశ్ రెడ్డి

# ప్రభుత్వ వైఫల్యం వల్లే వరదల్లో భారీ నష్టం



- ప్రజలను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం
- పాలనపై పట్టులేక విపక్షాలపై సిఎం విమర్శలు
- మృతుల కుటుంబాలకు 25 లక్షల పరిహారం ఇవ్వాలి
- ఖమ్మంలో పర్యటించిన ఎమ్మెల్యే హరీష్ రావు

4 లో..

## బీఆర్ఎస్ బురద రాజకీయాలు

- విపత్తుల్లో బీఆర్ఎస్ రాజకీయాలు చేస్తోంది
- ప్రజలు తిరగబడి కొట్టడం ఖాయం
- ప్రజలను ఆదుకునే పనిలో సిఎం, మంత్రులు
- వీరు ఏనాడైనా ప్రజలను ఆదుకున్నారా
- ప్రతిపక్ష నేత ఫామ్‌హౌజ్ వదిలి రారా?
- మండిపడ్డ సంపత్, మహేశ్



## కొనసాగిన హైడ్రా కూల్చివేతలు


స్కూల్ ఆక్రమించిన కట్టడాలు నేలమట్టం

.. వివరాలు 5లో

## ఛత్తీస్‌గడ్‌లో మరోమారు కాల్పులు

- ఎన్‌కౌంటర్‌లో 9 మంది మావోల హతం

3 లో..



# చరిత్రలో కనీవినీ ఎరుగని ఉపద్రవం

- ఆక్రమణల వల్లే వరదల విపత్తు
- సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్‌ల ప్రయారం కూల్చివేతలు
- కేంద్ర సాయం కోసం ప్రధానిని కలుస్తా
- ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం
- పువ్వాడ ఆక్రమణలపై హరీష్ స్పందించాలి
- ఖమ్మంలో మీడియాతో సీఎం రేవంత్

**ఖమ్మం, ప్రజానావ:** చరిత్రలో ఎన్నడూ కనివిని ఎరుగన్నంత ఉపద్రవం సంభవించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దీనికి చెరువులు, కుంటల ఆక్రమణలు కూడా కారణమని అన్నారు. ఖమ్మంలోనే బస చేసిన సీఎం మంగళవారం ఉదయం మీడియాతో ఆయన చిట్ చాట్ చేశారు. ఆపదలో ఉన్న తెలంగాణ ప్రజలను ఆదుకుంటామని.. ప్రజలందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు. తాను ఫామ్ హౌస్‌లో పడుకున్నోడిలా కాదని పరోక్షంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై విమర్శలు గుప్పించారు. తాను చెప్పిందే చేస్తానని.. చేసేదే చెబుతానని వెల్లడించారు. తక్షణ సాయంగా బాధితుల ఇంటికి బియ్యం, ఇతర నిత్యావసరాలతో పాటు పదివేల రూపాయలు పంపిస్తున్నానని తెలిపారు. తెలంగాణకు వరదల కారణంగా రూ.5438 కోట్ల నష్టం జరిగిందని అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. పూర్తి స్థాయి నివేదిక వచ్చిన తర్వాత ప్రభుత్వం తప్పనిసరిగా ప్రతి ఒక్క కుటుంబాన్ని ఆదుకుంటుందని రేవంత్ అన్నారు. ప్రతి ఒక్క రైతును ఆదుకుంటుందని.. ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. అమెరికా పోయి కూర్చున్నోడు తలకాయ లేకుండా మాట్లాడుతుండని విమర్శించారు. ఇప్పటికే ప్రధానమంత్రికి లేఖ ద్వారా జరిగిన నష్టాన్ని వివరించానని రేవంత్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆదుకోవాలని ఈ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించి న్యాయం చేయాలని ప్రధాని మోదీని వెళ్లి కలుస్తానన్నారు. అనుక్షణం ఈ రాష్ట్ర ప్రజలను కాపాడుకునేందుకు కష్టపడుతున్నామన్నారు. ఈ మేరకు అధికార యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. గ్రామాలకు ప్రత్యేక బృందాలను పంపుతున్నామని రేవంత్ తెలిపారు. శానిటేషన్ దగ్గర నుంచి ప్రతి ఒక్క కుటుంబం తిరిగి కోలుకునే వరకూ అండగా నిలబడతామని వెల్లడించారు. పక్క రాష్ట్రంతో పోల్చి చూస్తే మనం చాలా మెరుగ్గా పని చేస్తామని రేవంత్ తెలిపారు. విపత్తు నుంచి ప్రజలు కాపాడుకునేందుకు అవసరమైన అన్ని రకాల వ్యవస్థలను అప్రమత్తం చేసి ఉంచామన్నారు. పనికి మాలినోడు.. తలకాయ లేనోడు అమెరికాలో కూర్చొని ఏదో మాట్లాడుతున్నాడని విమర్శించారు. 80,000 పుస్తకాలు చదివినోడు ఫామ్ హౌస్‌లో పడుకున్నాడని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంత విపత్తు జరిగితే ప్రతిపక్షంలో ఉన్నోడు నోరు మెదపలేకపోతున్నాడని విమర్శించారు. కష్టాల్లో ఉన్న ప్రజలను కనీసం కన్నెత్తి కూడా చూడలేదన్నారు. ప్రజలు అధైర్పడాల్సిన పడాల్సిన అవసరం లేదన్నారు. ఈ ప్రభుత్వం మీకు అండగా నిలబడుతుందని రేవంత్ భరోసా ఇచ్చారు. హైదరాబాద్‌లో వ్యవస్థలను చక్కదిద్దేందుకు ప్రణాళికా బద్ధమైన కృషి జరుగుతుందన్నారు. హైడ్రా ఆగదని.. ముందుకెళుతుందన్నారు. హైదరాబాద్ పట్టణాన్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు తీసుకోవలసిన అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్నారు. నిపుణులు.. అనుభవజ్ఞులు.. ఇంజనీర్లతో మాట్లాడుతున్నామన్నారు. తప్పనిసరిగా హైదరాబాద్‌ను మార్చి చూపిస్తామని రేవంత్ తెలిపారు. విమర్శలు చేస్తున్న హరీష్ రావు తమ పార్ట ఈనాయకుడు పువ్వాడ ఆక్రమించిన చెరవుల కబ్జాలపై మాట్లాడాలన్నారు. సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్ ప్రకారం ఆక్రమణలు గుర్తించి కూల్చేస్తామని ఈ సందర్భంగా సిఎం హెచ్చరించారు. ఆక్రమణల వల్లే ఖమ్మంలో భారీగా వరదలు వచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మున్నేరు రిటైనింగ్ వాల్ ఎత్తు పెంపుపై ఇంజినీర్లతో చర్చిస్తామని చెప్పారు. సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్స్ ద్వారా గుర్తించి ఆక్రమణలు తొలగిస్తామని వెల్లడించారు. 75 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా 42 సెం.మీ వర్షం పడిందన్నారు. ప్రభుత్వ ముందుచూపు వల్లే ప్రాణ నష్టం తగ్గిందని వివరించారు.వరదలపై మాజీ మంత్రి హరీశ్ రావు ఇష్టారీతిన మాట్లాడుతున్నారని రేవంత్ మండిపడ్డారు. భారాస నేత పువ్వాడ ఆక్రమణలపై హరీశ్ స్పందించాలని వ్యాఖ్యానించారు. ఆక్రమించిన స్థలంలో పువ్వాడ ఆస్పత్రి కట్టారని.. వాటిని తొలగించాలని ఆయనకు హరీశ్ చెప్పాలని సూచించారు. వరద సాయం కోసం కేంద్రానికి లేఖ రాసినట్లు సీఎం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల సాయం ప్రకటించినట్లు చెప్పారు. ఇదిలా ఉంటే.. వరద బాధితులకు తక్షణ సాయం కింద రూ. 10వేలు ఇవ్వాల్సిందిగా అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఖమ్మం వరద ప్రభావిత ప్రాంతాల్లో రెండో రోజు పర్యటిస్తున్న ముఖ్యమంత్రి చిట్‌చాట్‌లో భాగంగా ఈ ప్రకటన చేశారు.

# వరదల ధాటికి వేల ఎకరాల్లో పంటనష్టం



- నదులను తలపిస్తున్న పంటపొలాలు
- పలు రూట్లలో ధ్వంసం అయిన రోడ్లు
- క్షేత్రస్థాయి పర్యటనతో నష్టం అంచనాలు

**వరంగల్/ఖమ్మం,ప్రజానావ:** తుఫాన్ ప్రభావ వర్షాల కారణంగా.. కేవలం రెండు రోజుల వ్యవధిలోనే వేల ఎకరాల పంటలు నీట మునిగాయని వేల కోట్ల ఆస్తి నష్టం సంభవించినట్టు అధికారులు అభిప్రాయపడుతున్నారు. క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్తే ఇది మరింత పెరిగే అవకాశం ఉందని అంటున్నారు. ప్రస్తుతానికిముంపు ప్రాంతాల ప్రజలకు సాయం చేయడంపైనే యంత్రాంగమంతా దృష్టి పెట్టింది. మహబూబాబాద్, ఖమ్మం, వరంగల్, సూర్యపేట, నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో వానలు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. రోడ్లను నామ-రూపాల్లేకుండా చేశాయి. పంట పొలాలు నదులను తలపిస్తున్నాయి. భవనాల్లోని రెండో అంతస్తుల్లోకి నీరు వచ్చి చేరింది. చెరువులకు చాలా ప్రాంతాల్ల గండ్లు పడ్డాయి. ఇలా చెప్పుకుంటూ పోతే చాలా విధ్వంసం జరిగిందని ప్రభుత్వం చెబుతోంది. బాధిత ప్రజలు కోలుకున్న తర్వాత వరద ప్రభావిత ప్రాంతాల్లో అధికారుల బృందాలు పర్యటించి నష్టాన్ని అంచనా వేయనున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన నష్టాల్లో ప్రధానమైంది పంట నష్టాలు. సమారు నాలుగున్నర లక్షల ఎకరాల్లో పంటలు నీటమునిగినట్టు వ్యవసాయ శాఖ లెక్కలు చెబుతున్నాయి. ఇది ప్రాథమిక అంచనా మాత్రమేనని ఇంకా క్షేత్రస్థాయి పరిశీలన చేస్తే మాత్రం ఇది మరింతగా పెరిగే అవకాశం ఉంది. ఈ లెక్కన నాలుగున్నర కోట్లపైగానే నిధులు కావాల్సి ఉంటుంది. వరద నష్టాల్లో ఇది ప్రధానమైంది. వరద నష్టాల్లో రెండో ప్రధానమైంది దెబ్బతిన్న భవనాలు. ఇప్పుడు చాలా మంది ప్రజల ఇళ్లు నేలమట్టమయ్యాయి. మరికొన్ని నీట మునిగి దెబ్బతిన్నాయి. వాటిని గుర్తించి వారికి పరిహారం ఇవ్వాల్సి ఉంటుంది. దీనిపై కూడా ప్రభుత్వం ఓ అంచనాకు వచ్చింది. ఇలా దెబ్బతిన్న భవనాల్లో ప్రభుత్వ భవనాలు కూడా ఉంటాయి. ఇవి మాత్రం నేరుగా వెళ్లి పరిశీలించిన తర్వాత అంచనాకు రాగలమని అధికారులు చెబుతున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో భారీగా రోడ్లు దెబ్బ తిన్నాయి. దాదాపు దీని నష్టం రెండువేల కోట్లకుపైగానే ఉంటుందని, వంతెనలు మరో ఏడు వందల కోట్లు నష్టం జరిగి ఉంటుందని అంటున్నారు. పంచాయతీ రోడ్లు, మిషన్ భగీరథ పైపులైన్ల పునరుద్ధరణకు దాదాపు 200 కోట్లు అవసరం అవుతాయని అధికారులు లెక్కగడు తున్నారు. వరదల కారణంగా ట్రాన్స్‌కోకు భారీ నష్టం వాటిల్లింది. ఎక్కడికక్కడ వైర్లు తెగిపడ్డాయి. స్తంభాలు కూలిపోయాలి. ట్రాన్స్‌ఫార్మర్స్ దెబ్బతిన్నాయి. విద్యుత్ సబ్‌స్టేషన్లు కూడా నీట మునిగి పోయాయి. ఈ రిపేర్ల కోసం దాదాపు 150 కోట్లకుపైగానే నిధులు అవసరం అవుతాయి. వీటితోపాటు ఆసుపత్రుల్లో జరిగినష్టం, వీధిలైట్లు, డ్రైనేజీలు, ఇతర నష్టాలు దాదాపు 15 వందల కోట్లకుపైగానే ఉండొచ్చని ప్రాథమికంగా అంచనాకు వస్తున్నారు అధికారులు. ఓవరాల్‌గా చూ-సుకుంటే మాత్రం ఆరు వేల కోట్ల వరకు నష్టాన్ని ఇప్పటికి అంచనా వేస్తున్నట్టు ప్రభుత్వం చెబుతోంది. వాతావరణ హెచ్చరికలతో అప్రవ-ుత్తమై ప్రాణ నష్టాన్ని తగ్గించగలిగామని ఆస్తి నష్టాన్ని మాత్రం తగ్గించలేకపోయామని అంటున్నారు. అయితే ఇంకా కొన్ని ప్రాంతాల్లో రహదారులు దెబ్బతిని రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. కుమ్రంభీం జిల్లాలో తెలంగాణ- మహారాష్ట్ర నేషనల్?హైవే పెనుగంగా నది నీరు చేరడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఆదిలాబాద్ జిల్లాలో కూడా చాలా ప్రాంతాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. వీటి పనులను కూడా యుద్ధప్రాతిపదికన చేస్తున్నారు.




# త్వరలోనే కేంద్ర బృందం పర్యటన

- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్

**హైదరాబాద్, ప్రజానావ:** వరద ప్రాంతాల్లో త్వరలోనే కేంద్ర బృందాలు పర్యటిస్తాయని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. అలాగే బిజెపి కార్యకర్తలు, నేతలు వరద ప్రాంత ప్రజలను ఆదుకునేందుకు రంగంలోకి దిగారని అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. వరదల్లో చనిపోయిన వారికి ప్రభుత్వం రూ.50లక్షల ఆర్థిక సాయం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి వరద నష్టంపై సరైన నివేదికలు పంపించాలన్నారు. కోతకు గురైన చెరువులను రాష్ట్ర ప్రభుత్వం వెంటమే పునరుద్ధరించాలన్నారు. పశువులకు అపార నష్టం వాటిల్లిందని... ఆర్థిక సాయం చేయాలని డిమాండ్ చేశా-ారు. కొట్టుకుపోయిన పంటకే కాకుండా.. నీటిలో నానిన పంటకు సైతం నష్టపరిహారం ఇవ్వాలన్నారు. పంట నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం వెంటనే సాయం చేయాలన్నారు. ఇళ్ళు కోల్పోయిన వారికి ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇళ్ళు ఇవ్వాలన్నారు. ప్రధాని మోదీ, అమిత్ షాలు ఇద్దరు సీఎంలతో మాట్లాడాలన్నారు. నష్టం తీరును అంచనా వేసి కేంద్రం ఆదుకుంటోందని స్పష్టం చేశారు. వరద బాధితులకు బీజేపీ అండగా ఉంటోందన్నారు. బీజేపీ శ్రేణులు సాహాయక కార్యక్రమాల్లో పాల్గొనాలని ఎంపీ ఈటల రాజేందర్ పిలుపునిచ్చారు

# బాలకృష్ణ వరదసాయం కోటి

## సీఎంల సహాయ నిధికి అందిస్తానని ప్రకటన



**విజయవాడ, ప్రజానావ:** రెండు తెలుగు రాష్ట్రాలను వరదలు అతలాకుతలం చేస్తున్నాయి. గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పలు ప్రాంతాలు పూర్తిగా నీట మునిగాయి. ముఖ్యంగా ఏపీలోని విజయవాడ, తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం జిల్లాలు పూర్తిగా నీట మునిగాయి. దీంతో జనజీవనం అస్తవ్యస్తమైంది. రంగంలోకి దిగిన అధికారులు వరద ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. అనేక మంది ప్రజలు ఇళ్లను కోల్పోయి నిరాశ్రయులయ్యారు. ఈ క్రమంలో వరద బాధితులను ఆదుకునేందుకు పలువురు సినీ తారలు, రాజకీయ ప్రముఖులు ముందుకు వస్తున్నారు. తమ వంతు సాయంగా ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలు ప్రకటిస్తున్నారు. తాజాగా ఎమ్మెల్యే, నటసింహ నందమూరి బాలకృష్ణ సైతం భారీ విరాళం ప్రకటించారు. వరద బాధితుల సహాయార్థం తన వంతు సాయంగా ఒక్కో రాష్ట్రానికి రూ.50 లక్షలు చొప్పున మొత్తం రూ.కోటి విరాళంగా ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రుల సహాయ నిధికి ఈ మొత్తాన్ని అందజేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ప్రకటన విడుదల చేశారు. '50 ఏళ్ళ క్రితం మా నాన్నగారు నా నుదుటిన దిద్దిన తిలకం ఇంకా మెరు-స్తూనే ఉంది. 50 ఏళ్ల నుంచి నా నట ప్రస్థానం సాగుతూనే ఉంది.. వెలుగుతూనే ఉంది. తెలుగు భాష ఆశీస్సులతో, తెలుగుజాతి అభిమాన నీరాజనాలతో పెనవేసుకున్న బంధం ఇది. ఈ ఋణం తీరనిది. ఈ జన్మ మీ కోసం.. మీ ఆనందం కోసం. నా ఈ ప్రయాణంలో సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ప్రస్తుతం తెలుగు నేలను వరద ముంచెత్తుతోంది. ఈ విపత్కర పరిస్థితులలో బాధాతప్త హృదయంతో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.50 లక్షలు, అదేవిధంగా తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.50 లక్షలు నా బాధ్యతగా బాధిత ప్రజల సహాయార్థం విరాళంగా అందిస్తున్నాను. రెండు రాష్ట్రాల్లో అతి త్వరలోనే సాధారణ పరిస్థితులు నెలకొనాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. మీ నందమరి బాలకృష్ణ' అని పేర్కొన్నారు.

# మనసున్న మన హీరోలు

- వరద బాధితులకు అండగా సినీ ప్రముఖులు
- కోటి విరాళం ప్రకటించిన జూనియర్ ఎన్టీఆర్
- 5లక్షలు ప్రకటించిన నటుడు విశ్వక్ సేన్
- 50లక్షల సాయం ప్రకటించిన నిర్మాత రాధాకృష్ణ

**హైదరాబాద్, ప్రజానావ:** తెలుగు రాష్ట్రాల్లో కురిసిన వర్షాలకు ఎంతో మంది సామాన్య ప్రజలు నిరాశ్ర-యులయ్యారు. ప్రభుత్వం తమ తమవంతుగా సాయం చేస్తున్నప్పటికీ.. సాధ్యం కాని పరిస్థితి. ఈ క్రమంలో సినీ, రాజకీయ.. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు విరాళాలు ప్రకటిస్తూ 'మేము సైతం' అంటూ ముందుకొస్తున్నారు. ఇప్పటికే వైజయంతి మూవీస్ అధినేత అశ్వనీదత్ 25 లక్షల రూపాయిలకు ఏపీకి విరాళంగా ప్రకటించారు. ఆ తర్వాత టాలీవుడ్ యంగ్ హీరో జూనియర్ ఎన్టీఆర్.. తెలుగు రాష్ట్రాలకు కోటి రూపాయిలు విరాళం ఇచ్చారు. ఈ విషయాన్ని ట్విట్టర్ వేదికగా ప్రకటించారు. 'రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల జరుగుతున్న వరద భీభత్సం నన్ను ఎంతగానో కలచివేసింది. అతి త్వరగా ఈ విపత్తు నుంచి తెలుగు ప్రజలు కోలుకోవాలని నేను ఆ దేవుడిని ప్రార్థిస్తున్నాను. వరద విపత్తు నుంచి ఉపశమనం కోసం రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు తీసుకొనే చర్యలకు సహాయపడాలని నా వంతుగా.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాల ముఖ్యమంత్రి సహాయ నిధికి చెరొక 50 లక్షల రూపాయిలు విరాళంగా ఇస్తున్నాను' అని ట్విట్టర్‌లో ఎన్టీఆర్ ప్రకటించారు. మరోవైపు.. వరద భాదితుల సహాయార్థం ఏపీ సీఎం రిలీఫ్ ఫండ్‌కు విశ్వక్ సేన్ రూ. 5 లక్షల విరాళంగా ప్రకటించారు. ప్రజలకు ఎప్పుడు ఏ ఆపద వచ్చినా, విపత్తు ముంచెత్తినా... తమ వంతు సాయం చేయడానికి తెలుగు చలన చిత్ర పరిశ్రమ ప్రముఖులు ఎల్లప్పుడూ ఓ అడుగు ముందు ఉంటారు. మాటల మాంత్రికుడు, దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్... ఆయనతో వరుసగా సినిమాలు నిర్మిస్తున్న హారిక అండ్ హాసిని క్రియేషన్స్ అధినేత సూర్యదేవర రాధాకృష్ణ (చిన బాబు), సూర్యదేవర నాగవంశీ 50 లక్షల రూపాయల విరాళం ప్రకటించారు. ఏపీ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 25 లక్షలు, తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 25 లక్షలు ఇస్తున్నట్టు ఓ ప్రకటనలో తెలిపారు.

# వరదలతో కొండెక్కిన కూరగాయల ధరలు

- పెరిగిన ధరలతో సామాన్యులకు చుక్కలు
- కిలో రూ. 500కు చేరిన వెల్లుల్లి ధరలు



**హైదరాబాద్, ప్రజానావ:** భారీ వర్షాలతో కూరగాయల ధరలు మరోమారు అమాంతం పెరిగాయి. ఎక్కడా కూరగాయల ధరలు అందుబాటులో లేవు. ప్రధానంగా అల్లం వెల్లుల్లి, ఉల్లిపాయల ధరలు మరోమారు మంటపెడుతున్నాయి. వెల్లుల్లి ఏకంగా 500 రూపాయలకు కిలో అంటున్నారు. అల్లం 200కు చేరుకుంది. ఇకపోతే ఉల్లిపాయలు 60కి అమ్ముతున్నారు. వరద ప్రాంతాల్లో అసలు కూరగాయలు, నిత్యావసర వస్తువులు దొరకడం లేదని ప్రజలు వాపోతున్నారు. రవాణా సదుపాయాలు సరిగా లేకపోవడం వల్లనే కూరగాయల ధరలు పెరుగుతున్నాయని కూరగాయల వ్యాపారులు అంటున్నారు. ఆటోలు, ట్రాలీల్లో ఎక్కువ ధరలు చెల్లించి తీసుకుని రావాల్సి వస్తోందని అన్నారు. వర్షాల కారణంగా దిగుబడులు తగ్గాయని వాపోతున్నారు. పెట్రో ధరల ప్రభావంతో రవాణా సౌకర్యాలు పూర్తిస్థాయిలో మెరుగుపడలేదు. ఇప్పటికీ సాధారణ పరిస్థితులు నెలకొనలేదు. పెట్రోల్, డీజిల్ రేట్లు పెరిగిపోవడంతో వాహనాలకు సైతం అధికంగా వెచ్చించాల్సి వస్తున్నది. అలాగే మార్కెట్లలో కూలీలు సైతం అందుబాటులో ఉండడంలేదు. పక్క రాష్ట్రాల నుంచి వచ్చే కూరగాయల వాహనాలకు గతంతో పోలిస్తే 3వేల నుంచి 4వేల దాకా అదనంగా ఖర్చుచేయాల్సి వస్తున్నదని అమ్మకందారులు చెబుతున్నారు. కూరగాయల ధరలు ఎన్నడూ లేనంతగా పెరిగిపోవడంతో అమ్మకాలపై తీవ్ర ప్రభావం పడింది. ఏది కొందామన్నా వందలు రూపాయలు వెచ్చించాల్సి రావడంతో కొనుగోలు చేసేందుకు వినియోగదారులు భయపడుతున్నారు. 20 రోజుల క్రితం వరకు రోజుకు రెండు క్వింటాల్‌కు పైగానే టమాటలు అమ్మే వ్యాపారులు నేడు క్వింటాల్ కూడా అమ్మడం లేదని చెబుతున్నారు. వరదలు తగ్గి కొత్తగా వేసిన పంటలు చేతికందే వరకు ఇదే పరిస్థితులు ఉండవచ్చనని తెలిపారు. కూరగాయల ధరలు కొండెక్కాయి. రెట్టింపు రేట్లు పలుకు తున్నాయి. కొన్నింటి ధరలు ఏకంగా చికెన్‌ను మించి పోతున్నాయి.. ఇటీవల కురిసిన భారీ వర్షాలు పంటలపై తీవ్ర ప్రభావాన్ని చూపాయి. ఒక్కసారిగా దిగుబడి తగ్గడం, డిమాండ్ పెరగడంతో ఈ పరిస్థితులు నెలకొన్నాయి. ఏది కొందామన్నా కిలోకు వందకు పైనే పలుకుతున్నాయి.. కొన్నయితే ఏకంగా 150 నుంచి 200కు చేరాయి. వారం రోజుల్లనే రేట్లు అమాంతం పెరిగి వినియోగదారులకు చుక్కలు కనబడుతున్నాయి. ఇప్పటికే వర్షాల ధాటికి చితికిపోయిన పేదలను ఈ ధరలు మరింత భయపెడుతున్నాయి. రాష్ట్రం, ఇతర రాష్ట్రాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలు కూరగాయల పంటలపై తీవ్ర ప్రభావాన్ని చూపాయి. పెద్ద మొత్తంలో తోటలు దెబ్బతిన్నాయి. దిగుబడి గణనీయంగా తగ్గిపోవడంతో రైతులు సైతం తీవ్రంగా నష్టాలపాలవుతున్నారు. మన రాష్ట్రంతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ, తమిళనాడులో కుండపోతగా కురిసిన వర్షాలతో దిగుమతులు తగ్గిపోయాయి. ముఖ్యంగా మన మార్కెట్‌కు టమాట, ఉల్లిగడ్డల రాక తగ్గిపోవడంతో వీటి రేట్లు ఆకాశాన్నంటు తున్నాయి. ఇటీవల కాలంలో ఇంధన ధరలు సైతం రికార్డు స్థాయికి చేరడంతో వాహన రవాణా చార్జీలు పెరిగి అంతిమంగా కూరగాయల ధరల పెరుగుదలకు కారణమవుతున్నాయి.

# తెలంగాణ ఉద్యోగుల ఉదారత

- వరద బాధితులకు ఉడతాభక్తి సాయం
- ఒకరోజు వేతనం వందకోట్లు విరాళం ప్రకటన




**మహబూబాబాద్, ప్రజానావ:** రాష్ట్రంలో వరద సహాయక చర్యలకు తమ ఒక రోజు మూల వేతనం రూ. 130 కోట్లను తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చెక్ రూపంలో అందజేసారు. ఈ మేరకు వారు సిఎంను కలసి తమవంతు సాయం అందించారు. ఉదయం సమావేశమై ఉద్యోగుల జెఎసి నిర్ణయం తీసుకుంది. ఇదిలావుంటే వరద సహాయక కార్యక్రమాలకు తన కిట్టీ బ్యాంకు నుంచి రూ.3వేలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మహబూబాబాద్ జిల్లాకు చెందిన పదో తరగతి విద్యార్థిని ముత్యాల సాయి సింధు అందజేసింది. తెలుగు రాష్ట్రాల్లో వరదలు ముంచెత్తుతున్నాయి. ఈ క్రమంలో మహబూబాబాద్ లో ఓ చిన్నారి సీఎం రేవంత్‌కు తన కిడ్డీ బ్యాంకు నుంచి రూ. 3 వేలను వరద సహాయనిధిని అందించింది. తెలంగాణలో భారీ వర్షాలు జనజీవనాన్ని కకావికలం చేస్తున్నాయి. సర్వం కోల్పోయి గుక్కెడు మంచి నీళ్లు, ఆహారం కోసం దీనంగా ఎదురుచూస్తున్న లక్షలాది మంది నిరాశ్రయులకు సహాయం అందించేందుకు అనేక మంది సినీ, రాజకీయ ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వస్తున్నాయి. పదో తరగతి చదువుచున్న ముత్యాల సాయి సింధు సీఎం రిలీఫ్‌ఫండ్‌కు రూ. 3 వేల రూపాయిలు అందించింది. తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాలు వరదల కారణంగా తీవ్ర ప్రాణ నష్టం, ఆస్తినష్టం సంభవించింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు 21 మంది ప్రాణాలు పోయాయి. భారీగా ఆస్తి నష్టం, పంట నష్టం సంభవించింది. వరదల కారణంగా అనేక గ్రామాలలో పరిస్థితి దారుణంగా ఉన్నాయి. అనేక గ్రామాలు జల దిగ్బంధంలో చిక్కుకోవడంతో ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు.

# ఛత్తీస్‌గఢ్ లో మరోమారు కాల్పులు

● ఎన్‌కౌంటర్‌లో 9 మంది మావోల హతం

**రాయపూర్,సెప్టెంబర్ 3 :** ఛత్తీస్‌గఢ్ బస్తర్ ప్రాంతం మరోసారి కాల్పులతో దద్దరిల్లింది. దంతెవాడ–బీజాపూర్ జిల్లాల సరిహద్దుల్లోని దండకారణ్యంలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాలతో జరిగిన కాల్పుల్లో 9 మంది మావోయిస్టులు మృతిచెందినట్లు పోలీసులు వెల్లడించారు. నిఘా వర్గాల సమాచారం మేరకు ఈ ప్రాంతంలో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్, సీఆర్పీఎఫ్ బలగాలు సంయుక్త ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతాబలగాలను చూసిన మావోయిస్టులు వారిపై కాల్పులు జరిపారు. దీంతో భద్రతా బలగాలు ఎదురుకాల్పులు చేపట్టాయి. ఉదయం 10.30 గంటలకు మొదలైన ఎన్‌కౌంటర్ ఇంకా కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు. ఇప్పటివరకు 9 మంది మావోయిస్టుల మృతదేహాలు లభ్యమైనట్లు తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఘటనాస్థలంలో పెద్ద ఎత్తున ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఆగస్టు 29న నారాయణపూర్ జిల్లా అబూజ్‌మాడ్ అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు–మావోయిస్టు దళాల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఇందులో ముగ్గురు మహిళా మావోయిస్టులు మృతి చెందారు. తాజా ఘటనతో కలిపి ఛత్తీస్‌గఢ్‌లో ఈ ఏడాది ఇప్పటివరకు జరిగిన ఎదురుకాల్పుల ఘటనల్లో 154 మంది మావోయిస్టులు మరణించారని పోలీసులు వెల్లడించారు.



# వరదబాధితులకు ఆహారం, నీరు

● నిరంతరంగా శ్రమిస్తున్న ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు ● సహాయక చర్యలపై చంద్రబాబు పర్యవేక్షణ





**విజయవాడ, ప్రజానావ :** విజయవాడను పెద్ద ఎత్తున వరద ముంచెత్తడంతో.. ఏకంగా సీఎం చంద్రబాబు సహా మంత్రులు, అధికారులు అంతా విజయవాడలోనే తిష్ట వేసి మరీ వరద సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. బాధితులకు ఎప్పటికప్పుడు ధైర్యం చెబుతున్నారు. బాధితులకు మూడు పూటలా భోజనంతో పాటు వాటర్ సదుపాయం కల్పిస్తున్నారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దింపి మరీ సహాయక చర్యలు బాధితులకు అందేలా చూస్తున్నారు. విపత్తు సమయంలో సరిగా పని చేయకుంటే ఎవ్వరినీ వదలబోనని సీఎం చంద్రబాబు తెలిపారు. మరోవైపు మంత్రి నారా లోకేష్ పర్యవేక్షణలో విజయవాడ వరద బాధితులకు యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మంగళవారం సహాయక చర్యల్లో ఆరు హెలికాప్టర్ల ద్వారా ఆహారం, తాగు నీటిని సరఫరా చేశారు. బోట్లు చేరుకోలేని ప్రాంతాలకు డ్రోన్ల ద్వారా ఆహార సరఫరా చేస్తున్నారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ విజ్ఞప్తి మేరకు జక్కంపూడి వైఎస్ఆర్ కాలనీకి ప్రత్యేక హెలికాప్టర్‌లో 2,500 ఆహార పొట్లాలను చేరవేస్తున్నారు. విజయవాడ పరిధిలో వరద ముంపునకు గురైన 32 వార్డుల్లో సీనియర్ ఐఏఎస్ అధికారుల పర్యవేక్షణలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మంత్రి లోకేష్ పిలుపు మేరకు సహాయ చర్యల్లో రాష్ట్రం నలుమూలల నుంచి విజయవాడకు పార్టీ శ్రేణులు చేరుకున్నాయి. విజయవాడ డివిజన్ పరిధిలో 70 పునరావాస కేంద్రాల్లో 14,452 మంది నిరాశ్రయులు ఆశ్రయం పొందుతున్నారు. ప్రకాశం బ్యారేజి వద్ద వేగంగా వరద తగ్గుముఖం పడుతోంది. ప్రస్తుత వరద ప్రవాహం 8,71,776 క్యూసెక్కులకు చేరుకుంది. మరోవైపు రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. వరద పరిస్థితులు, బాధితులకు అందుతున్న ఆహారం గురించి ఆరా తీశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహిస్తున్నారు. తాగునీరు, ఆహారం ప్రతి ఒక్కరికి చేరాలని ఆదేశాలు జారీ చేశారు. క్షేత్ర స్థాయిలో జరుగుతున్న సహాయక చర్యల్లో కార్యకర్తలు పాల్గొనాలని సూచించారు. ఇప్పటికే మచిలీపట్నం నుంచి విజయవాడకు టీడీపీ కార్యకర్తలు చేరుకున్నారు. బాధితులకు అండగా నిలవాలని, భరోసా కల్పించాలని కొల్లు రవీంద్ర సూచించారు.

# అధికారుల నిర్లక్ష్యాన్ని సహించేది లేదు

మంత్రులైనా సహాయక చర్యల్లో పాల్గొనాల్సిందే

● నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు

● కఠినంగా హెచ్చరించిన చంద్రబాబు నాయుడు

**విజయవాడ, ప్రజానావ:** వరద బాధితుల సమస్యలను పరిష్కరించేందుకు అన్ని చర్యలూ చేపట్టామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. కొన్ని చోట్ల ఆహారం అందలేదని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని.. కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విజయవాడ కలెక్టరేట్ వద్ద మీడియాతో సీఎం మాట్లాడారు. నగరంలో డివిజన్‌కు ఒక సీనియర్ ఐఏఎస్‌ను నియమించామని చెప్పారు. 32 మంది ఐఏఎస్ అధికారులు సహాయక చర్యల్లో ఉన్నారన్నారు. పది జిల్లాల నుంచి ఆహారం సమకూర్చామని.. బాధితులకు మూడు పూటలా అందించాలని ఆదేశించినట్లు చెప్పారు. చిట్టచివరి బాధితుడికి కూడా సాయం అందాలని స్పష్టం చేశారు. వరదలతో పేదల బాధలు వర్ణణాతీతం. కొన్ని ఇళ్లల్లోకి పాములు, తేళ్లు వచ్చాయి. దీంతో వారందరికీ బాధ, భయం ఉంటుంది. అధికారులంతా మానవతా దృక్పథంతో పనిచేయాలి. అందుతున్న సహాయంపై ఐవీఆర్ఎస్ నిర్వహిస్తున్నాం. కొన్ని ప్రాంతాలకు ఇంకా ఆహారం అందలేదని ఫిర్యాదులు వస్తున్నాయి. ఆహారం అందని బాధితుల నంబర్లు అధికారులకు పంపిస్తున్నాం. ఇబ్బందులపై ప్రజలు ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలి. నేను కూడా ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నా. అధికారులకు రెండు రోజులుగా చెప్పాం.. ఇప్పుడు సరిగా పనిచేయలేదని ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తప్పవు. మీనమేషాలు లెక్కించడం సరికాదు.. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు సర్వశక్తులూ ఒడ్డి సేవ చేయాలి. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికీ విజ్ఞప్తి చేస్తున్నా. ఈ కష్ట సమయంలో బాధితులకు అండగా నిలవాలి. ఏవిధంగా సహకారం అందించగలిగితే అలా చేయూత అందించాలి. ఆర్థికంగా, నిత్యావసరాలు, సహాయ కార్యక్రమాల్లో పాల్గొనడం.. ఇలా ఏది వీలైతే అది మీ శక్తిమేర చేయాలి. ప్రభుత్వం తరపున చేయాల్సిందంతా చేస్తాం.

రెండు రోజు వరద ప్రభావిత ప్రాంతాల్లో చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మంత్రులు, అధికారులకు గట్టిగా హెచ్చరిక ఇచ్చారు. విపత్తు నిర్వహణలో సరిగ్గా పని చేయకుంటే, మంత్రులకైనా వేటు తప్పదని హెచ్చరిస్తున్నానని చంద్రబాబు తెలిపారు. జక్కంపూడిలో విధులు సరిగా నిర్వర్తించని ఓ అధికారిని ఇప్పటికే సస్పెండ్ చేశానన్నారు. వీఆర్‌లో పెట్టిన అధికారులు విపత్తు నిర్వహణ బాధ్యతల్లో సక్రమంగా విధులు నిర్వర్తించ లేదనే ఫిర్యాదులు ఉన్నాయన్నారు. దీనిపైనా విచారణ జరిపిస్తున్నానని చంద్రబాబు పేర్కొన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో వివాదాస్పద అధికారులకు బాధ్యతలు అప్పగింత మంచి ఉద్దేశంతో జరిగిందా? లేక ఓవర్ లుక్‌లో అయిందా? అనేది పరిశీలిస్తున్నామని చంద్రబాబు తెలిపారు.ఏ రకంగా బాధ్యతలు అప్పగించినా పని చేయాలనే మానవత్వం సదరు అధికారులకు ఉండదా? అని ప్రశ్నించారు. టోల్ ఫ్రీ నంబర్‌లు పనిచేయట్లేదనే ఫిర్యాదును అంగీకరిస్తున్నానని చంద్రబాబు తెలిపారు. ప్రభుత్వ వ్యవస్థ 5ఏళ్లుగా పక్షవాతం వచ్చినట్లుగా పడి ఉందని ఒకింత అసహనం వ్యక్తం చేశారు. కొత్త కంట్రోల్ రూమ్ వ్యవస్థ పెట్టి వెంటనే సమస్య పరిష్కరిస్తానన్నారు. బ్యారేజీ వద్దకు బోట్లు ఎలా కొట్టుకొచ్చాయని విచారణ జరిపిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. తప్పుడు వార్తలు ఇచ్చి ఓ వర్గం మీడియా ఇంకా పరువు పోగొట్టుకోవద్దని హెచ్చరించారు. ఉదయం నుంచి జరిగిన ఆహారం పంపిణీ వివరాలను సీఎం చంద్రబాబు అధికారులను అడిగి తెలుసుకున్నారు. టెలికాన్ఫరెన్స్ ద్వారా విధుల్లో ఉన్న అధికారులు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. 5 హెలీకాప్టర్ల ద్వారా ఆహార పంపిణీ జరుగుతోందని సీఎంకు అధికారులు తెలిపారు. హెలికాప్టర్, పడవలు, ట్రాక్టర్ల ద్వారా ఉదయం నుంచి ఆహారం, నీళ్లు అందిస్తున్నామని వివరించారు. 5 లక్షల ఆహారం, నీళ్ళ ప్యాకెట్లు సిద్ధం చేసి పంపిణీ చేశామని చంద్రబాబుకు అధికారులు తెలిపారు. 100 శాతం ఆహారం పంపిణీ జరగాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు చేరుకోలేని చోటకు హెలికాప్టర్లు, డ్రోన్ల ద్వారా మూడు పూటలా ఆహారం అందించాలని తెలిపారు. 36 డివిజన్లలో విధుల్లో ఉన్న అధికారులే ఆహార పంపణీకి బాధ్యత వహించాలని చంద్రబాబు ఆదేశించారు. ఆపద సమయంలో కుట్రలు జరుగుతున్నాయి. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు వారిని ఆదుకోవాలి.. చెత్త రాజకీయాలు వద్దు. ఈ పరిస్థితుల్లో గుడ్లవల్లేరు ఘటనపై ఫోకస్ చేస్తారా? ప్రకాశం బ్యారేజీలో బోట్ల ఘటనపై విచారణ చేపడతాం. ఇటీవల కొన్ని ఘటనలు అనుమానాస్పదంగా ఉన్నాయి. బాబాయ్‌నే చంపిన వారు ఉన్నప్పుడు అనుమానాలు వస్తాయి కదా! విపక్ష నేత ఐదు నిమిషాలు వచ్చి షో చేసి వెళ్లారు. ఆయన ఒక్కరికి కూడా ఆహార పొట్లం ఇవ్వలేదు. ప్రధాని మోదీతో మాట్లాడినప్పుడు మీరున్నారు కదా.. భయం లేదని చెప్పారు. హుద్‌హుద్ సమయంలో నా పనితీరును ఆయన మెచ్చుకున్నారు. నా పట్ల ప్రజల స్పందన చూసి ప్రధాని ఆశ్చర్యపోయారు' అని చంద్రబాబు అన్నారు. విజయవాడ పర్యటనలో భాగంగా సితార సెంటర్‌కు సీఎం చంద్రబాబు చేరుకున్నారు. జేసీబీ ఎక్కి వరద కాలనీల్లో పరిస్థితి పరిశీలించారు. ఆహారం అందుతుందా..? లేదా..? అని బాధితులను అడిగి తెలుసుకుంటున్నారు. స్వయంగా ఇళ్ల వద్దకు వెళ్లి వివరాలు తెలుసుకుంటున్నారు. ప్రజల నుంచి వచ్చే స్పందన ఆధారంగా అధికారులపై చర్యలు ఉంటాయని చంద్రబాబు తెలిపారు.

# సెబీ చీఫ్ మాధవీపురి బుచ్‌కు జీతం

ఐసీఐసీఐ బ్యాంక్ తీరుపై కాంగ్రెస్ ప్రశ్నలు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3 :** సెబీ చీఫ్ మాధవీ పురి బుచ్ వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీ మరోసారి ప్రశ్నలు లేవనెత్తింది. మాధవికి తాము ఎలాంటి వేతనమూ చెల్లించడం లేదంటూ ఐసీఐసీఐ బ్యాంక్ ఇచ్చిన వివరణపై మరిన్ని ప్రశ్నలను సంధించింది. ఆమెకు పదవీ విరమణ ప్రయోజనాలు మాత్రమే చెల్లిస్తున్నామని చెబుతున్న బ్యాంక్.. ఆ మొత్తం జీతం కంటే ఎక్కువ ఎలా ఉంటుందని ప్రశ్నించింది. మధ్యలో ఏడాది పాటు ఎలాంటి ప్రయోజనాలు ఇవ్వకపోవడాన్నీ నిలదీసింది. సెబీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా మాధవీ పురి బుచ్‌కు ఐసీఐసీఐ బ్యాంకు నుంచి జీతభత్యాలు అందుతున్నాయంటూ సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆరోపించిన సంగతి తెలిసిందే. 2017లో ఆమె సెబీలో చేరినప్పటి నుంచి, ఇప్పటివరకు ఐసీఐసీఐ బ్యాంకు అధికారి హోదాలో రూ.16.08 కోట్లు అందుకున్నారని, ఇదే కాలంలో సెబీ నుంచి ఆమెకు అందింది కేవలం రూ.3.3 కోట్లని కాంగ్రెస్ ప్రతినిధి పవన్ ఖేడా ఆరోపించారు. దీనిపై స్పందించిన ఐసీఐసీఐ బ్యాంక్.. తాము ఎలాంటి వేతనం చెల్లించడం లేదని పేర్కొంది. ఈ నేపథ్యంలో పవన్‌ఖేడా మంగళవారం మరోసారి మీడియా సమావేశం నిర్వహించారు. మాధవికి చెల్లిస్తోంది కేవలం పదవీ విరమణ ప్రయోజనాలే అని బ్యాంక్ చెప్తోందని, మరి ఆ మొత్తం ఎందుకు జీతం కంటే ఎక్కువ ఉందని పవన్ ఖేడా ప్రశ్నించారు. 'ఆమె పదవీ విరమణ చేసిన అనంతరం 2014–15లో ఐసీఐసీఐ బ్యాంక్ పదవీ విరమణ ప్రయోజనాల్లో భాగంగా రూ.5.03 కోట్లు చెల్లించారు. మధ్యలో 2015–2016లో ఎందుకు చెల్లించలేదు. మళ్లీ 2016 నుంచి 2021 వరకు మాత్రమే ఎందుకు చెల్లింపులు చేపట్టారు?' అని ప్రశ్నించారు. 2007 నుంచి 2013–14 వరకు ఆమె సగటు వేతనం రూ.1.3 కోట్లు కాగా... 2016–17 నుంచి 2020–21 వరకు ఆమెకు పదవీ విరమణ ప్రయోజనాల కింద సగటున ఏటా రూ.2.77 కోట్లు ఎలా చెల్లించారని, జీతం కంటే ప్రయోజనాలు ఎక్కడైనా ఎక్కువ ఉంటాయా? అని నిలదీశారు. ఉద్యోగులు, పదవీ విరమణ చేసిన వాళ్లు ఎంఎ÷–లాయీ స్టాక్ ఆప్షన్లను 10 ఏళ్ల వరకు ఎప్పుడైనా వినియోగించుకోవచ్చని ఐసీఐసీఐ బ్యాంక్ సోమవారం తన వివరణలో పేర్కొంది. మరి అదే బ్యాంక్.. అమెరికా సెక్యూరిటీ ఎక్స్ఛేంజ్ కమిషన్‌కు సమర్పించిన ఎసాప్స్ పాలసీలో మూడు నెలలే అని ఎందుకు పేర్కొంది? అని ప్రశ్నించారు. ఒకవేళ మాధవికి సవరించిన పాలసీ ప్రకారమే స్టాక్ ఆప్షన్లు వాడుకునే వీలు కల్పించి ఉంటే.. మరి ఆ పాలసీని ఇంత వరకు పబ్లిక్ డొమైన్‌లో ఎందుకు పెట్టలేదు? అని నిలదీశారు. కంపెనీ షేరు ధర గణనీయంగా పెరిగిన తర్వాత లబ్ధి పొందేందుకు ఎసాప్స్‌ను వాడుకోవడానికి మాధవిని ఎలా అనుమతించారు. అదీ ఆమె సెబీ చీఫ్‌గా ఉన్నప్పుడే ఎలా ఇచ్చారని పవన్ ఖేడా నిలదీశారు.



# వరద పరిస్థితులపై జగన్ సమీక్ష

పార్టీ పరంగా కోటి విరాళం ప్రకటన

**అమరావతి, ప్రజానావ:** కృష్ణా నదికి భారీ వరదలతో విజయవాడలో తలెత్తిన పరిస్థితిపై మాజీ సీఎం, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ నాయకులతో సమీక్షించారు. వరద బాధితుల కోసం పార్టీ తరపున కోటి రూపాయల సాయం ప్రకటిస్తున్నట్లు వైసీపీ అధినేత జగన్ వెల్లడించారు. అది ఏ రూపంలో, ఎలా ఇవ్వాలనేది పార్టీ నాయకులతో చర్చించి, నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. వరద ముంచెత్తిన ప్రాంతాల్లో ప్రభుత్వం ఎలాంటి సహాయ కార్యక్రమాలు చేపట్టడం లేదని, లక్షలాది మంది కనీసం ఆహారం, మంచినీరు కూడా దొరక్క నానా ఇబ్బంది పడుతున్నారని సమావేశంలో పలువురు నాయకులు జగన్‌కు తెలిపారు. వరద ప్రాంతాల్లో షో చేస్తూ, ఫోటోలకు ఫోజులు ఇస్తూ, సీఎం చంద్రబాబు పర్యటిస్తున్నారని, అధికార యంత్రాంగమంతా ఆయనతో ఉంటూ, ప్రజల సమస్యలను గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు. దీంతో వరద బాధితులు అనారోగ్యం పాలవుతున్నా, వారికి మందులు కూడా లభించడం లేదని, చివరకు పాలు కూడా దొరక్క తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. వరద బాధితుల పడుతున్న కష్టాలను స్వయంగా చూశానన్న వైయస్ జగన్... వారిని ఆదుకోవడంలో ప్రభుత్వం దారుణంగా విఫలమైందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఘోర తప్పిదం వల్లనే ఈ ఘటన చోటు చేసుకుందని, అయినా నింద తమపై మోపే ప్రయత్నం చేస్తున్నారని ఆయన చెప్పారు.

# కొనసాగిన హైడ్రా కూల్చివేతలు

స్కూల్ ఆక్రమించిన కట్టడాలు నేలమట్టం

**సంగారెడ్డి, ప్రజానావ:** సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలంలో హైడ్రా కూల్చివేతలు చేపట్టింది. ఐలాపూర్ తండా, అమీన్‌పూర్‌లో ఆక్రమణలను కూల్చివేసింది. ఐలాపూర్ తండాలో ఆక్రమించిన సుమారు 20 ఎకరాల భూమిని రక్షించేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. సర్వే నంబర్ 119లో గుర్తుతెలియని వ్యక్తులు ప్లాట్లు వేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో హైడ్రా, రెవెన్యూ అధికారులు రంగంలోకి దిగి కట్టడాలు, సరిహద్దు రాళ్లను తొలగించారు. అనంతరం ఫ్యూజన్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆవరణలో ఆక్రమణలు కూల్చివేశారు. 15 గుంటల భూమి ఆక్రమించి గదులు, ప్రహరీ నిర్మాణం హైడ్రా ఆదేశాలతో రెవెన్యూ అధికారుల కూల్చివేతలు చేపట్టారు.

# బీఆర్ఎస్ బురద రాజకీయాలు దారుణం

● విపత్తుల్లో బీఆర్ఎస్ రాజకీయాలు చేస్తోంది

● ప్రజలు తిరగబడి కొట్టడం ఖాయం

● ప్రజలను ఆదుకునే పనిలో సిఎం, మంత్రులు

● వీరు ఏనాడైనా ప్రజలను ఆదుకున్నారా

● ప్రతిపక్ష నేత ఫామ్‌హౌజ్ వదిలి రారా?

● మండిపడ్డ సంపత్, మహేశ్



**హైదరాబాద్, ప్రజానావ:** బీఆర్ఎస్ బురద రాజకీయాలపై కాంగరెస్ మండిపడింది. ప్రజలు ఆదుకోవాలనే సోయి లేకుండా విమర్శలు చేయడం దారుణమని పేర్కొంది. విపత్కర సరిస్థితుల్లో బీఆర్ఎస్ నేతలు రాజకీయాలు చేయొద్దని మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఘాటు విమర్శలు చేశారు. భారీ వర్షాలతో ప్రజలకు ఇబ్బంది కలగకుండా కాంగ్రెస్ తమ ప్రభుత్వం, కాంగ్రెస్ కార్యకర్తలు పనిచేస్తున్నారని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్ రావు ఇద్దరు రాజకీయ లబ్ధికోసం విచక్షణ లేకుండా మాట్లాడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జనాలు తిరగబడి చెప్పుతో కొట్టే రోజులు వస్తాయని హెచ్చరించారు. విపత్తుల్లో బీఆర్ఎస్ నేతలు రాజకీయాలు చేస్తూ, ఫొటోలకు పోజులు ఇవ్వడాన్ని తెలంగాణ సమాజం హర్షించదని వార్నింగ్ ఇచ్చారు. బారీ వర్షాలపై ప్రధానమంత్రి నరేంద్రమోదీకి తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి లేఖ రాశారని గుర్తుచేశారు, కేంద్రం పెద్దమనసుతో రాష్ట్రానికి నిధులు విడుదల చేయాలని సంపత్ కుమార్ కోరారు. మంగళవారం గాంధీభవన్‌లో సంపత్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.మరొకసారి ఏఐసీసీ కార్యదర్శిగా తనకు అవకాశం ఇచ్చినందుకు అగ్రనాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. 11 ఏళ్లుగా భారతదేశ మూల సూత్రాలకు వ్యతిరేకంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ పనిచేస్తున్నారని విమర్శలు చేశారు, మోదీ నియంతృత్వ చర్యలను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ ఎలాంటి కార్యాచరణ చేపట్టాలనే విషయంపై సుదీర్ఘ చర్చ జరిగిందని చెప్పారు. ఆరునెలలకు ఒకసారి రాష్ట్ర రాజకీయాలపై సమీక్ష చేస్తానని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని సంపత్ కుమార్ తెలిపారు. సంస్థాగతంగా పార్టీ బలోపేతం దిశగా విప్లవాత్మక మార్పులు చేపట్టినట్లు సంపత్ కుమార్ వెల్లడించారు. ఏఐసీసీ కమిటీలో బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేశారని తెలిపారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,అగ్రనేత రాహుల్ గాంధీ అధ్యక్షతన ఏఐసీసీ కార్యాలయంలో ఈరోజు(మంగళవారం) సమావేశం జరిగిందని చెప్పారు. కొత్తగా ఎన్నికైన ఏఐసీసీ సెక్రటరీ, జాయింట్ సెక్రటరీల సమావేశం జరిగిందని... ఈ సమావేశంలో పలు కీలక విషయాలపై చర్చించినట్లు వివరించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత ముమ్మరంగా ప్రజలకు చేరువ చేసి రాహుల్ గాంధీని ప్రధానిని చేసే దిశగా తమ కార్యాచరణ ఉండబోతుందని సంపత్ కుమార్ స్పష్టం చేశారు. ఇదిలావుంటే భారీ వర్షాలతో తెలంగాణ అతలాకుతలమయ్యిందని ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. బాధ్యత గల ప్రతిపక్ష నాయకుడు ఎక్కడ వున్నారని ప్రశ్నించారు. ప్రజలకు భరోసా ఇస్తూ సర్కార్‌కు సలహాలు సూచనలు ఇవ్వాల్సి ఉండగా, కేసీఆర్ ఫామ్ హౌస్‌కే పరిమితం అయ్యారని మండిపడ్డారు. ప్రతిపక్ష పాత్ర పోషించకుంటే ఎలా ? అంటూ నిలదీశారు. రాజకీయాలను పక్కన పెట్టి సాయం చెయ్యాల్సిన సోయి లేదా అంటూ మండిపడ్డారు. కేసీఆర్ ఏ ఫామ్ హౌస్‌లో పడుకున్నారో ప్రజలు తెలుసుకునే పనిలో ఉన్నారన్నారు. మొన్నటి వరకు కవిత బెయిల్ కోసం కష్టపడ్డారు తండ్రి ఫామ్ హౌస్‌లో ఉంటే కేటీఆర్ ఇగ్లాండ్‌లో రిలాక్స్ అవుతున్నడు. ఇంగ్లాండ్‌లో విహార యాత్రలో ఉండి సోషల్ మీడియాలో ట్వీట్ చేస్తున్నారు. కేటీఆర్ సోషల్ రెస్పాన్సబులిటీ మరిచి సోషల్ ట్వీట్‌లు పెడుతున్నారు' అంటూ మండిపడ్డారు. సీఎం రేవంత్ వరద బాధితులను ఆదుకోడానికి రోడ్డు మార్గంలో వెళ్లి పర్యటిస్తున్నారని అన్నారు. నాలుగు రోజులుగా సీఎం, మంత్రులు వరద ప్రాంతాల్లో పర్యటిస్తున్నారన్నారు. కేటీఆర్‌కు హెలికాప్టర్‌ల సోకులు తప్ప మరేం లేదని విమర్శించారు. పసలేని ట్వీట్లు పెడ్తూ కేటీఆర్ విమర్శలు చేస్తున్నారన్నారు. ఎన్నికల ముందు వరద సాయం చేస్తానని చెప్పి అన్ని ఎగొట్టారన్నారు. ప్రధాన మంత్రి ఫసల్ భీమా కట్టకుండా రైతులను మోసం చేసిన మొనగాడు కేసీఆర్ అంటూ విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో రాజ్ భవన్ ముందున్న ఎంఎస్ మక్తా నీటమునిగిన కేసీఆర్ గడపదాటి బయటికి రాలేదన్నారు. కేంద్రంతో కూడా సీఎం రేవంత్ మాట్లాడి ఆర్థిక సాయం కోరారని తెలిపారు. కొన్ని పేపర్లో అడ్డగోలుగా వార్తలు రాస్తున్నారని... వాస్తవాలకు దూరంగా వార్తలు వస్తున్నాయన్నారు. ఎపీలో జగన్‌కు 11 సీట్లు మాత్రమే వచ్చాయని.. అయినా జగన్ ప్రజల్లో ఉన్నారన్నారు. ఇక్కడ కేసీఆర్‌కు 39 సీట్లు వచ్చినా.. కేసీఆర్ ఫామ్ హౌస్‌కే పరిమితమై ఉన్నారన్నారు. ఇంత విపత్తు వచ్చినా కేసీఆర్, కేటీఆర్ ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. సంపాదించుకున్న సొమ్మును దాచుకునే పనిలో బీఆర్ఎస్ నేతలున్నారన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరు పనిచేయాలని తెలిపారు. సర్కార్‌కు సపోర్ట్ చేయాలన్నారు. 'సిటీ ఆఫ్ లేక్స్ అంటేనే హైదరాబాద్. మోకీలలో విల్లాలు నీట మునిగినయ్. హైడ్రా న్యాయంగా పనిచేస్తుంది. హైడ్రాకు మేము పూర్తి సపోర్ట్ చేస్తున్నాం' అని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టంచేశారు.

4 www.prajanaava.in || హైదరాబాద్ బుధవారం 4, సెప్టెంబర్ 2024 || ప్రజానావ



# బీజేపీ సభ్యత్వ నమోదు ప్రారంభం

**ఖైరతాబాద్, ప్రజానావ:** జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షుడు ముద్దంగుల శ్రీనివాస్ అధ్యక్షతన సాగర్ సొసైటీ ఆఫీసులో బీజేపీ సమావేశం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కాడిగారి భోజి రెడ్డి , ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ గడ్డం వెంకటస్వామి మాట్లాడారు. జూబ్లీహిల్స్ డివిజన్లో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదును పండుగ వాతావరణంలో నిర్వహించాలని పిలుపునిచ్చాడు. ప్రతీ బూత్ లో అత్యధికంగా సభ్యత్వ నమోదు చేయాలని కార్యకర్తలను కోరారు. కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త నీరజ, నాయకులు దండుగుల శ్రీనివాస్, కస్తూరి మహిపాల్ రెడ్డి, ఉదయ్ కుమార్, గణేశ్ యాదవ్, సీతల అనిల్ కుమార్, గురుబ్రహ్మ, బోయ రామాంజనేయులు, సుబ్బారావు, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి రమ్య, బూత్ కోఆర్డినేటర్స్, బూత్ అధ్యక్షులు, బూత్ ప్రధాన కార్యదర్శులు, సీనియర్ బీజేపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# వరద బాధితులను ఆదుకోవాలి



**ఖైరతాబాద్, ప్రజానావ:** రెండు, మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో నియోజకవర్గంలో ఇబ్బందులు పడుతున్న ప్రజలను ఆదుకోవాలని ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల రామచంద్రారెడ్డి సూచించారు. భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదును పెద్ద సంఖ్యలో చేపట్టాలన్నారు. పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేసే దిశగా సభ్యత్వ నమోదుపై దృష్టి సారించాలని సూచించారు. ప్రతి ఇంటింటికీ వెళ్లి పార్టీ సభ్యత్వ నమోదు చేపట్టాలని కోరారు.

# పేద కుటుంబానికి యువ నేత ఆసరా



**సికింద్రాబాద్, ప్రజానావ :** తార్నాక లోని నాగార్జున నగర్ కాలనీలో ని ఓ అపార్ట్మెంట్ లో ఆకుల విష్ణు వాచ్ మెన్ గా పని చేసున్నాడు. చిన్న రేకుల ఇంట్లో ఆ కుటుంబం నివసిస్తోంది. తాజా వర్షాలకు రేకుల ఇల్లు పాక్షికంగా ధ్వంసం కావడంతో తనను ఆదుకోవాలని విష్ణు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ కు సందేశం పంపారు. వెంటనే స్పందించిన బీఆర్ఎస్ సికింద్రాబాద్ నియోజకవర్గ యువ నేత తీగుళ్ల రామేశ్వర గౌడ్ మంగళవారం విష్ణు నివాసానికి ఇంటికి వెళ్లారు. విష్ణు కుటుంబాన్ని ఆదుకుంటామని, వారి బాగోగులను చూసుకుంటామని రామేశ్వర గౌడ్ హామీ ఇచ్చారు. తన వంతుగా వ్యక్తిగతంగా సాయం అందించారు.







## మహబూబాబాద్

# పోలీస్ శెభాష్

**మహబూబాబాద్, ప్రజానావ :** భారీ వర్షాల్లో విధులు నిర్వర్తిస్తున్న మహబూబాబాద్ జిల్లా పోలీసు యంత్రాంగం సేవలను సీఎం ముఖ్యమంత్రి రేవంత్ అభినందించారు. సీతారాంతండాలో సీరోలు ఎస్ఐ నరేష్ సేవలను ప్రత్యేకంగా అభినందిచారు. రాళ్ళవాగులో డీసీఎంతో సహా కొట్టుకపోయిన నలుగురిని కాపాడడంతోపాటు, ఆకస్మాత్తుగా రైళ్లు ఆగిపోవడంతో అష్టకష్టాలు పడిన వేలాదిమందికి అన్నపానీయాలు అందించడంలో ప్రత్యేక చొరవ చూపిన మహబూబాబాద్ టౌన్ సీఐ దేవేందర్, రూరల్ సీఐ సర్వయ్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సత్కరించారు. జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ను సీఎం ప్రత్యేకంగా అభినందించారు .భవిష్యత్ లోనూ ఇదే పనితీరును జిల్లాపోలీస్ యంత్రాంగం కొనసాగించాలని పిలుపునిచ్చారు.



# వినాయక నిమజ్జనం ఏర్పాట్ల పరిశీలన

గణేశ్ నవరాత్రోత్సవాల నిమజ్జనానికి కాప్రా చెరువులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కుషాయిగూడ సీ ఐ అంజయ్య మంగళవారం పరిశీలించారు. నిమజ్జనానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. వినాయక చవితి వేడుకలకు అన్ని ఏర్పాటు పూర్తి చేశామని, ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. చెరువుల వద్ద జాగ్రత్తలు తీసు కోవాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. - ఉప్పల్, ప్రజానావ

# ఆర్ఐ పై కేసు నమోదు

**సిరిసిల్ల, ప్రజానావ :** ఇసుక వే బిల్లులు, ఇసుక ట్రాక్టర్ల కేసుల విషయంలో అక్రమాలకు పాల్పడిన సిరిసిల్ల టౌన్ ఆర్ఐ సంతోష్ పై పోలీసులు కేసు నమోదు చేశారు. ట్రాక్టర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# బాధితులకు ప్రభుత్వం అండ

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**మహబూబాబాద్,ప్రజానావ :** మహబూబాబాద్ జిల్లాలో కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో దెబ్బతిన్న ప్రాంతాలు, పంటలను మంత్రి ధనసరి సీతక్క, ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజు, డాక్టర్ మురళీ నాయక్ లతో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పర్యటించారు. ముఖ్యంగా మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం సమీపంలోని ఆకేరువాగుపై ఉన్న 365 జాతీయ రహదారి ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పూర్తిగా రోడ్డు ధ్వంసం కాగా ఆ ప్రాంతాలను పరిశీలించారు. మరిపెడ మండలం సీతారాంతండా, ధర్మారం తండాలో పర్యటించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు.వరదల కారణంగా నష్టపోయిన వారిని ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందని తెలిపారు. అమెరికాలో కేటీఆర్ ఎంజాయ్ చేస్తూ ఇక్కడి వరదల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు పనిచేయడం లేదనడంవిడ్డూరంగా ఉందన్నారు. కల్వకుంట్ల కుటుంబం దోచుకున్న లక్షల కోట్లల్లో వేల కోట్లు బాధితులకు సహాయం కింద ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రభుత్వం వరద బాధితులకు అండగా ఉంటుందనే నమ్మకాన్ని కల్పించేందుకు సీఎం రేవంత్ రెడ్డి వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటిస్తున్నారని తెలిపారు.



# కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు ప్రారంభం



**ఖైరతాబాద్, ప్రజానావ:** ఖైరతాబాద్ డివిజన్ బీజేఆర్ నగర్ ఖైరతాబాద్ లో రూ. 35 లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన జీహెచ్ఎంసీ కమ్యూనిటీ హాల్ స్లాబ్ పనులను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీ విజయ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎస్కే షరీఫ్, జీహెచ్ఎంసీ వర్క్ ఇన్స్పెక్టర్లు ముస్తఫా, సుధాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బస్తీవాసులు పాల్గొన్నారు.

ప్రజానావ || హైదరాబాద్ బుధవారం 4, సెప్టెంబర్ 2024 || www.prajanaava.in





# వరద సహాయక చర్యల్లో పోలీసుల పనితీరు భేష్

- ప్రాణాలకు తెగించి పలువురిని కాపాడిన పోలీసులు
- సీతారాం తండాలో చిక్కుకున్న 40మంది తరలింపు
- సిరోల్ ఎస్ఐ నగేశ్‌ను సన్మానించిన సిఎం రేవత్



**మహబూబాబాద్, ప్రజానావ:** మహబూబాబాద్, ఖమ్మం జిల్లాల్లో భారీ వర్షాలతో వరదలు పోటెత్తాయి. దీంతో అధికారులు, పోలీసులు పగలు రాత్రి అని తేడా లేకుండా సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. ప్రజలకు అవసరమైన సహాయం చేస్తూ.. వారిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.. ఈ క్రమంలో మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం సీతారాం తండాలో వరదల్లో చిక్కుకున్న 40 కుటుంబాలను పోలీసులు కాపాడారు.. వారిని సకాలంలో రక్షించి సురక్షిత ప్రాంతాలకు తరలించారు.. అంతేకాకుండా.. చాలా మందికి ఆహారం సమకూర్చారు.. దీంతో మహబూబాబాద్ జిల్లాలోని పోలీస్ అధికారులను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి సన్మానించి ప్రశంసించారు. మహబూబాబాద్ లో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి.. అధికారులను అభినందించారు. సీతారాం తండాలో వరదల్లో చిక్కుకున్న వారిని ప్రజలను ఒడ్డుకు చేర్చడంలో కీలక భూమిక నిర్వహించిన మహబూబాబాద్ జిల్లాలోని సిరోల్ ఎస్.ఐ సిహెచ్ నగేష్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు.. ఈ సందర్భంగా శాలువా కప్పి సన్మానించారు. సహాయక చర్యల్లో ప్రధాన పాత్ర వహించిన పోలీసులను రేవంత్ రెడ్డి ప్రశంసించారు. అనంతరం, వరద నీటితో కేసముద్రం ఇంటికన్నె వద్ద రైల్వే ట్రాక్ కొట్టుకుపోవడంతో కేసముద్రం, మహబూబాబాద్ టౌన్ రైల్వేస్టేషన్ లో రైలు నిలిచిపోయి ప్యాసెంజర్లు ఇబ్బంది పడకుండా తినడానికి ఆహారంతో పాటు వాటర్ బాటిల్స్, బిస్కెట్ పాకెట్స్ సమకూర్చిన సీఐలను ముఖ్యమంత్రి సన్మానించారు. రైల్వే స్టేషన్ లో ఉన్న 5300 మంది ప్రయాణికులను కాజిపేటకు తరలించిన రూరల్ సీఐ సరవయ్య, టౌన్ సీఐ దేవేందర్ లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్మానించారు. ఛారీ వర్షాల్లో ఇబ్బందులు పడ్డ బాధితులను ఆదుకునేలా చర్యలు చేపట్టిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ను, రాష్ట్ర ముఖ్యమంత్రి నుంచి సన్మానం అందుకున్న ఎస్ఐ నగేష్ సిఐలు సర్వయ్య, దేవేందర్ లను డిజిపి డాక్టర్ జితేందర్, శాంతి భద్రతల అడిషనల్ డిజిపి మహేష్ ఎం భగవత్ ప్రశంసించారు. విధి నిర్వహణలో పలువురికి ఆదర్శంగా నిలిచారని వారిని కొనియాడారు.

# పెన్‌గంగ ప్రాంతంలో మంత్రి శ్రీధర్‌బాబు పర్యటన

- బ్యాక్ వాటర్‌తో నష్టం వస్తోందన్న ఎమ్మెల్యే పాయల



**ఆదిలాబాద్, ప్రజానావ:** జిల్లాలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పర్యటించారు. జిల్లా సరిహద్దులో ప్రవహిస్తున్న పెన్ గంగ నది ఉద్ధృతిని పరిశీలించారు. బ్యాక్ వాటర్‌తో వందలాది ఎకరాల పంట చేలు నీట మునిగాయని ఎమ్మెల్యే పాయల్ శంకర్ మంత్రికి వివరించారు. రైతులకు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని మంత్రి కలెక్టర్ రాజర్షి షాను మంత్రి ఆదేశించారు. అంతకుముందు పట్టణంలో మూత పడ్డ సిమెంటు పరిశ్రమను సందర్శించారు. కేంద్ర సహకారంతో పరిశ్రమను తెరిపించి స్థానికులకు ఉపాధి కల్పిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. మంత్రి వెంట ఎమ్మెల్యే తో పాటు కలెక్టర్, ఎస్పీ గౌష్ ఆలం, కాంగ్రెస్, భాజపా శ్రేణులు ఉన్నాయి. ఇదిలావుంటే బోథ్ ఎమ్మెల్యే అనిలా జాదవ్ మంగళవారం మండలంలో పర్యటించారు. అర్లి-టి గ్రామ శివారులో నీటమునిగిన



పంటచేలను పరిశీలించారు. ఇందుకోసం వాగుదాటి పంటచేలకు వెళ్లి రైతులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నీట మునిగిన పంటలకు ఎకరాకు రూ.40వేల నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలో రైతుల వారీగా పంటలను పరిశీలించి జాబితాను రూపొందించాలని వ్యవసాయాధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామంలో తిరిగారు. ప్రజలను పలకరిస్తూ సమస్యలపై ఆరాతీశారు. కప్పర్ల ఎక్స్ రోడ్డు సమీపంలో లోతట్టు వంతెనను పరిశీలించి రాకపోకలు నిలవకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆర్అండ్బి అధికారులను కోరతామన్నారు. దనోరలో మృతిచెందిన మేకల నారాయణ కుటుంబీకులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మండల కన్వీనర్ నాగయ్యయాదవ్, మాజీ జడ్పీటీసీ సుధాకర్, నాయకులు లస్మన్న, సంజీవరెడ్డి, గోవర్ధన్ యాదవ్, రాకేష్, ఉల్లాస్, నరేందర్, కల్చాప్, గంగయ్య, కపిల్, అఫ్రోజ్, నితిన్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.



# వరద నష్టాలను అంచనా వేయండి

## అధికారులను ఆదేశించిన సిఎస్ శాంతికుమారి

**హైదరాబాద్, ప్రజానావ:** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల వలన జరిగిన ఆస్తి, ప్రాణ నష్టం వివ రాలను ఈ వారాంతంలోగా సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించా రు. వర్షాలు, వరదల వలన జరిగిన నష్టం అంచనా వేయడంపై నేడు సచివాలయంలో వివిధ శాఖల కార్యదర్శులు, హెచ్ఓడీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. డీజీపీ డా.జితేందర్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు రామకృష్ణ రావు, రవీ గుప్తా, వికాస్ రాజ్, అర్వింద్ కుమార్, ముఖ్య కార్యదర్శులు దాన కిషోర్, నవీన్ మిట్టల్, కార్యదర్శులు రాహుల్ బొజ్జా, రఘునందన్ రావు, లోకేష్ కుమార్, రోనాల్డ్ రోస్, ప్రశాంత్ జీవన్ పాటిల్ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, ఇప్పటికీ అనేక జిల్లాల్లో వరదలు, వానలు తగ్గుముఖం పట్టలేదని అన్నారు. జరిగిన నష్టాన్ని వెంటనే అంచనా వేయడానికి సంబంధిత శాఖల బృందాలను క్షేత్ర స్థాయికి పంపి, తగు జీపీఎస్ కోఆర్డినెట్‌లతో సహ సమర్పించాలని తెలిపారు. అదేవిధంగా, రాష్ట్ర ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు ప్రతీ జిల్లాలో స్టేట్ డిజాస్టర్ మేనేజ్మెంట్ ఫోర్స్ లను ఏర్పాటు చేయడానికి కావాల్సిన నిధులు, సిబ్బంది, పరికరాల వివరాలు వెంటనే సమర్పించాలని అన్నారు. ఈ వర్షాలు, వరదల వల్ల ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా వెంటనే తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో జీహెచ్ ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, సీఎండీ ముషారాఫ్ అలీ, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంత రావు, పాఠశాల విద్య శాఖ డైరెక్టర్ నర్సింహా రెడ్డి లు కూడా పాల్గొన్నారు.



# ఎస్డీఆర్ఎఫ్ నిధులతో బాధితులను ఆదుకోవాలి

- రాష్ట్రానికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సూచన

**హైదరాబాద్, ప్రజానావ:** రాష్ట్రప్రభుత్వం వద్ద ఉన్న ఎస్డీఆర్ఎఫ్ నిధులతో బాధితులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కోరారు. యుటిలైజేషన్ నిధులపై బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇప్పటివరకు ఎలాంటి రిపోర్ట్ విడుదల చేయలేదని చెప్పారు. ఎస్డీఆర్ఎఫ్ కింద రాష్ట్ర ప్రభుత్వం వద్ద రూ. 1300 కోట్లకు పైగా నిధులు ఉన్నాయని తెలిపారు. మరో రూ. 200 కోట్లు యూసీ నిధులున్నాయని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయి నివేదిక సమర్పిస్తే కేంద్ర ప్రభుత్వం దానికి తగిన నిధులు విడుదల చేసేందుకు సిద్ధంగా ఉందని కిషన్‌రెడ్డి తేల్చిచెప్పారు. వరదల్లో చనిపోయిన వారికి కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 3లక్షలు వస్తాయని కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన రూ. 5లక్షల్లో కేంద్రం ఇచ్చే రూ. 3లక్షలు కలుపుకొని ఇస్తారా? లేదా? రాష్ట్ర ప్రభుత్వమే రూ. 5లక్షలు ఇస్తోందా? అనే విషయంపై క్లారిటీ లేదని కిషన్ రెడ్డి అన్నారు. మంగళవారం బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ... ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి.. వారం రోజుల కంటే ఎక్కువ రోజులు ఉంటే రూ. 16వేలు, వారం లోపుల ఆస్ప-త్రిలో ఉంటే రూ. 4 వేలను ఆస్పత్రి ఖర్చులకు కేంద్రం ఇస్తుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. అంటు వ్యాధులు సోకకుండా మెడిసిన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 17ఉత్సవాలపై రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేసిందని విమర్శలు చేశారు. దీంతో కేంద్ర ప్రభుత్వమే నిర్వహించాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. 1948లో నిజాం లొంగిపోయిన రోజు... గణెశిష్ నిమజ్జనం ఒకేరోజు జరిగిందని చెప్పారు. మళ్లీ 75ఏళ్ల తర్వాత ఇది రిపేట్ అవ్వడం సంతోషమని కిష-న్‌రెడ్డి వెల్లడించారు.

# డిండిలో చిక్కుకున్న చెంచులను కాపాడిని సిబ్బంది

- రెస్క్యూ ఆపరేషన్‌లో చురుకుగా పనిచేసిన పోలీసులు
- పోలీసుల పనితీరును అభినందించిన డిజిపి జితేందర్

**హైదరాబాద్, ప్రజానావ:** తెలుగు రాష్ట్రాలను వర్షాలు, వరదలు వణికిస్తున్నాయి. అనేక ప్రాంత ప్రజలు వరదల్లో చిక్కుకుని తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. నదీ తీర ప్రాంతలోని ప్రజలు అవస్థలు వర్ణనాతీతం. బాధి తుల సహాయార్థం పోలీసులు సైతం రంగంలోకి దిగా రు. తాజాగా డిండీ నది నీటిలో చిక్కుకున్న 10 మంది చెంచు గిరిజనులను నల్గొండ, నాగర్‌కర్నూల్ జిల్లాల పోలీసులు రక్షించారు. నల్గొండ, నాగర్‌కర్నూల్ జిల్లాల పోలీసులు, ఫైర్ డిపార్ట్‌మెంట్‌తో కలిసి చేపట్టిన రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొన్న పోలీసులను రాష్ట్ర డిజిపి జితేం దర్ అభినందించారు. డిండీ మండలంలోని గోనెబోయి నపల్లి గ్రామానికి చెందిన 10 మంది చెంచు గిరిజనుల ను, డిండీ నది పెరుగుతున్న వరద నీటిలో చిక్కుకుపో యిన వారిని విజయవంతంగా రక్షించారు. డిండీ మండలంలోని గోనమోని పల్లి గ్రామానికి చెందిన గిరిజనులు భారీ వర్షాల కారణంగా నీటి మట్టం పెరగడంతో డిండీ కత్వ వద్ద చిక్కుకుపోయారు. ఈ విషయం తెలిసిన అధికారులు రంగంలోకి దిగి చర్యలు చేపట్టారు. మత్స్యకారులు, పడవల సాయంతో.. వరదలో చిక్కుకున్న బాధితులను సురక్షితం ప్రాంతానికి తీసుకుని వచ్చారు. బాధిత కుటుంబాలను సురక్షిత ప్రాంతానికి తరలించి, అవసరమైన వైద్య సహాయం మరియు సహాయక సామగ్రి అందించారు. వర్షాకాలంలో పోలీసులు బృందాల సామూహిక కృషిపై ప్రశంసల వర్షం కురుస్తోంది. ప్రతి పౌరుడి భద్రత కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయని అధికారులను ప్రశంసిస్తున్నారు. వర్షాలు, వరదల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం తక్కువ మట్టం ఉన్న ప్రాంతాల్లో నివసించే ప్రజలను అప్రమత్తం చేయాలనీ సూచిస్తున్నారు. ఈ తరహా ఘటనలను నివారించడాని కి అధికారులు జారీ చేసే అన్ని భద్రతా సూచనలను పాటించాలని సూచించింది. డీజీపీ డాక్టర్ జితేందర్ లీడర్‌షిప్‌ను ప్రశంసించారు. డీజీపీ దేవరకొండ, ఆచంపేట డిండీ,ఆచంపేట పోలీసులు చేపట్టిన ధైర్యవంతమైన రెస్క్యూ చర్యలకు కూడా అభినందించారు.



# సహాయక చర్యల్లో ఎన్డీఆర్ఎఫ్ బృందం

**వరద నీటిలో చిక్కుకున్న ఓ వ్యక్తిని కాపాడేందుకు.. ఇద్దరు పోలీసులు, ఓ యువకుడు తమ ప్రాణాలను పణంగా పెట్టారు. నాగర్‌కర్నూలు జిల్లాలో వరదల కారణంగా చిక్కుకుపోయిన ప్రజలను పోలీసు సిబ్బంది రక్షించారు.**



page6_Layout 1 04-09-2024 08:58 Page 1






# పత్తాలేని ఈ పాలన!

- పంచాయతీల్లో కనిపించని కంప్యూటరీకరణ
- ఇంటర్నెట్ సౌకర్యం, ఆపరేటర్లు లేక ఇబ్బందులు
- మూలన పడ్డ కంప్యూటర్లు, సామగ్రి

**గ్రామాల్లో సాంకేతిక వ్యవస్థను మెరుగు పరి చేందుకు ప్రభుత్వం చేసే ప్రయత్నాలు ఆశించిన మేర విజయం సాధించడం లేవు. అవినీతి నిర్మూలన, పాలనలో పారదర్శకత, వేగానికి కంప్యూటరీకరణ ఎంతో అవసరం. కానీ, చాలా గ్రామాల్లో సాంకేతిక పరికరాలు, సరైన సిబ్బంది లేక లక్ష్యం నీరుగారుతోంది.**

**నేరడిగొండ, ప్రజానావ:** గ్రామ పంచాయతీలు అందించే సేవల్లో పారదర్శకత కోసమని 2015లో అప్పటి ప్రభుత్వం ఈ-పంచాయతీ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చింది. మండలంలో 14 ఉమ్మడి జీపీలు ఉండగా, వాటిలో పన్నెండింటికీ కం ప్యూటర్లు, ప్రింటర్లు, యూపీఎస్ లు అంద జేశారు. కానీ ఆపరేటర్లను ఇవ్వకపోవడంతో ఈ- పాలన ప్రారంభమై తొమ్మిదేళ్లు దాటినా కంప్యూటర్లు నిరుపయోగంగా ఉన్నాయి. పాలనా సౌలభ్యం కోసం గత ప్రభుత్వం కొత్త పంచాయతీలను ఏర్పాటు చేసింది. వీటిని కలుపుకొంటే మండలంలో 32 జీపీలున్నాయి. వీటిలో చాలా గ్రామాల్లో పంచాయతీలకు పక్కా భవనాలు, మౌలిక వసతులు లేవు. కొన్ని చోట్ల కార్యదర్శి కూర్చోడానికే స్థలం లేని పరిస్థితి ఉంది. ఈ దశలో కంప్యూటర్లను ఏర్పాటు చేసుకోవడం ప్రశ్నార్థకంగా మారింది.

### ఇంటర్నెట్ లేక మూలకు

మారుమూల ప్రాంతాల్లో ఉన్న గ్రామాలకు ఇంటర్నెట్ సౌకర్యం లేకపోవడంతో కంప్యూటర్లను మూలన పడేశారు. ఆపరేటర్లు సైతం లేకపోవడంతో ప్రజలు మండల పరిషత్ కార్యాలయంలో ఉన్న సిబ్బందితోనే సేవలు పొందుతున్నారు.

ఈ- పాలన ద్వారా జనన, మరణ నమోదు ధ్రువీకరణ పత్రాలు, హరితహారం వివరాలు, గ్రామ పంచాయతీ డిమాండ్, కలెక్షన్ల నివేదికను ఎప్పటిక ప్పుడు నమోదు చేయడం, ఇంటి పన్నుల వసూళ్లు, ఆసరా పింఛన్ దరఖాస్తుదారుల వివరాలు, వ్యక్తి గత మరుగుదొడ్ల వివరాలు, అభివృద్ధి నిర్మాణదశల నమోదు, ఆయా గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న గృహాలు, గ్రామ కంఠం భూమి తదితర వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది.

### 12 పంచాయతీలకు అందజేత

మండలం పరిధిలో 12 గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం కంప్యూటర్, యూపీఎస్, ప్రింటర్లు అందించింది. వడూర్, నేరడిగొండ, కొరటికల్ కె, వాంకిడి, కుంటాల వివిధ గ్రామాలకు ఇచ్చారు. వీటిలో చాలా గ్రామాల్లో కంప్యూటర్లు వినియోగంలో లేకపోవడంతో వాటిని చెత్తబుట్టలో పడేశారు.

### ఈ సేవలు అందించాలి



గ్రామాల్లోనే ప్రజలకు ఈ సేవలను అందించాలి. ఉమ్మడి గ్రామాల వారీగా కాకుండా అన్ని గ్రామ పం చాయతీల్లో కం ప్యూటర్‌లను ఏర్పా టు చేయడంతో పాటు ఆపరేటర్ను ప్రభుత్వం నియమించాలి. ప్రజలకు అందుబాటులో ఈ సేవలు అందినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది.

- జాదవ్ మహేందర్, లైవ్ అధ్యక్షుడు నేరడిగొండ

### మరమ్మతులు చేయించాం



ప్రభుత్వం ఇచ్చిన కంప్యూటర్లు కొన్ని గ్రామాల్లో రిపేర్లకు వచ్చాయి. మరికొన్ని గ్రామాల్లో పాడైన వాటిని వినియోగించడం లేదు. మండల కేంద్రంలోని ఆపరేటర్లతో ప్రస్తుతం పనులు చేయిస్తున్నాం.

- రాజ్ వీర్, ఎంపీడీఓ, నేరడిగొండ

# బాధితుడికి సెల్‌ఫోన్‌అందజేత




**తాండూర్, ప్రజానావ:** పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను సీఈఐఆర్ పోర్టల్‌ద్వారా కనుగొని బాధితుడికి అప్పగించినట్టు తాండూరు ఎస్సై డీ కిరణ్ కుమార్ తెలిపారు. బెల్లంపల్లికి చెందిన ఢీకొం డ తిరుపతి తన ఫోన్‌పోయిందని ఫిబ్రవరిలో ఫిర్యాదు చేశాడు. సాంకేతికతను ఉపయోగించి పోలీసులు ఫోన్‌ను రికవరీ చేసి, బాధితుడికి అప్పజెప్పారు. దీంతో తిరుపతి పోలీసులకు కృతజ్ఞతలు తెలిపాడు. ఎవరైనా ఫోన్ పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని ఎస్సై సూచించారు.





# ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా అధికారులు చర్యలు చేపట్టాలి

## ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు | ఎమ్మెల్యేలతో కలిసి ఆదిలాబాద్ జిల్లాలో పర్యటన

**ఆదిలాబాద్, ప్రజానావ:** రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా ప్రజల ఆస్తి, ప్రాణ నష్టాలు జరగకుండా జిల్లా అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకోవాలని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం అదిలాబాద్ జిల్లాలోని సిమెంట్ ఫ్యాక్టరీ, పెన్ గంగా వరద ఉధృతి, ఐటీ టవర్ నిర్మాణ పనుల తీరును కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ గౌస్ ఆలం, ఎమ్మెల్యే పాయల్ శంకర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. నాలుగు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వరదలు రావడంతో జిల్లాలో జరిగిన నష్ట నివారణపై సీఎం ఆదేశాల మేరకు జిల్లాలో పర్యటించినట్టు చెప్పారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క మూడు రోజుల పాటు మహబూబాబాద్ జిల్లాలో ఉండి పర్యవేక్షిస్తుండడంతో ఇక్కడికి రాలేక పోయారని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో సోమవారం నిర్మల్‌లోని కడెం ప్రాజెక్టు, మంగళవారం ఆదిలాబాద్ పర్యటన అనంతరం జీఎన్‌ఆర్‌కాలనీలో పర్యటించినట్టు వివరించారు. నీటి ప్రవాహంతో నష్టపోకుండా ఉండడానికి ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎగువన ఉన్న మహారాష్ట్ర ప్రాజెక్టులలో నీరు అధికంగా రావడంతో జిల్లా అప్రమత్తంగా ఉండాలని, అధికార, మానవ ప్రయత్నం లోపం లేకుండా ప్రాణాలను, ఆస్తులను కాపాడాలని, పంట నష్టపరిహారాన్ని అధికారులు అంచనా వేస్తున్నారని అన్నారు. నష్ట పరిహారం విషయంలో రైతులకు అండగా ఉండి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. దీనికి శాశ్వత పరిష్కారం కోసం నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. మూడు రోజుల నుంచి నీటి పరీవాహక ప్రాంతాల్లో కలెక్టర్, ఎమ్మెల్యేలు పర్యటిస్తూ ప్రభుత్వ అధికారులను అప్రమత్తం చేసి తగిన చర్యలు చేపడుతున్నారని చెప్పారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ పెన్ గంగా పరీవాహక ప్రాంతాల్లో పంటలు కొంత వరకు నీట మునిగిపోయాయని, ఇలాంటి విపత్తుల ఎదుర్కోవడానికి కరకట్టలు ఏర్పాటు చేయాలని, లోతట్టు ప్రాంతాలను గుర్తించి అలాంటి నిర్మాణాలు చేపడితే రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు.

### సిమెంట్ ఫ్యాక్టరీ పునఃప్రారంభానికి కృషి

కొన్నేండ్లుగా సిమెంట్ ఫ్యాక్టరీ మూతపడటంతో ఉపాధి అవకాశాలు లేకుండాపోయాయని, సిమెంట్ పరిశ్రమను తిరిగి పునరుద్ధరించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. సిమెంటు ఫ్యాక్టరీని సందర్శన అనంతరం ఆయన మాట్లాడారు. శిథిలావస్థలో ఉన్న పరిశ్రమ యంత్రాలను, క్వార్టర్లను పరిశీలించి అక్కడున్న మేనేజర్ తో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సీసీఐ పునరుద్ధరణ అంశంపై ఎమ్మెల్యే పాయల్ శంకర్ పలు మార్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువచ్చారని, ఇటీవల కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి కుమార స్వామిని కూడా కలిసి చర్చించినట్టు తెలిపారు. పరిశ్రమ పునరుద్ధరణపై కేంద్రం సానుకూలంగా ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాల సహాయ సహకారాలు అందించి, పరిశ్రమ పునరుద్ధరణతో పాటు ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో సీసీఐ తెరిపించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ఫ్యాక్టరీ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని మంత్రి సూచించారు. అనంతరం 40 కోట్లతో నిర్మిస్తున్న ఐటీ టవర్ నిర్మాణ పనులను పరిశీలించి, పనుల తీరును ప్రాజెక్ట్ ఇంజినీర్ రాజ్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. మూడెకరాల్లో నిర్మిస్తున్న టవర్ ఫేస్-1ను డెవలప్ చేయడం జరుగుతుందని, దీని ద్వారా 537 మందికి ఉపాధి లభిస్తుందని, పనులు పురోగతిలో ఉన్నాయని, జనవరి నెల చివరి వరకు పూర్తి చేస్తామని చెప్పారు. ఆయన వెంట జిల్లా నాయకులతోపాటు,జిల్లా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదు



**నేరడిగొండ, ప్రజానావ:** భారీ వర్షాల నేపథ్యంలో గ్రామీణ ప్రజలు అత్యవసరమైతే తప్పా బయటకు రావొద్దని తహసీల్దార్ ఉంఉా కలీం పేర్కొన్నారు. మంగళవారం నేరడిగొండ మండలం బోరిగాం గ్రామ పరిధి సేవదాదాస్ గ్రామ వాగును ఆయన సందర్శించారు. భారీ వర్షాలు కురుస్తున్నందున వ్యవసాయదారులు, పశు కాపారులు లోతట్టు ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్త పాటించాలని ఆయన కోరారు. మండల వ్యాప్తంగా వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయని, వాటిని దాటే ప్రయత్నాలు చేయొద్దని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో మండల రెవెన్యూ, పోలీసు సిబ్బంది సంప్రదించాలని చెప్పారు. ఆయన వెంట ఆర్ఐ నాగరావ్, జూనియర్ అసిస్టెంట్ సయ్యద్ షకీల్ ఉన్నారు.

# ఘనంగా బడుగ పండుగ



**తాండూర్, ప్రజానావ:** తాండూర్ మండలం ఆచలాపూర్ (కొమ్ముగూడెం) గ్రామంలో బడుగ పండుగను మంగళవారం నేతకాని కులస్తులు ఘనంగా నిర్వహించారు. పొలాల అమావాస్య పండుగ రోజు ఉపవాస దీక్షలు చేసి తరువాతి రోజు బడుగ పండుగను నిర్వహించడం ఆనవాయితీ.


బడుగ పండుగను పురస్కరించుకొని ఇండ్లలో పిండివంటలు చేసుకుని బంక మట్టితో ఎడ్లను తయారు చేసి భక్తిశ్రద్ధలతో పూజించి మట్టితో ఎడ్లను తయారు చేసిన వాటికి నైవేద్యాలు సమర్పించి దీక్షలను పూర్తి చేశారు. అనంతరం పొలాల అమావాస్య రోజున చేసిన మట్టి ఎడ్లను గంపలలో ఉంచి బడుగ రోజున కొత్త బట్టలు వేసుకొని చిన్న పెద్ద అని తేడా లేకుండా అందరూ డప్పుచప్పుళ్లతో నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా వెళ్లి స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేసి, పండుగను ఆనందంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతకాని కులస్తులకు ఇది పెద్ద పండుగ అని, ప్రతి సంవత్సరం ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని గ్రామ దేవతలను పూజిస్తూ పొలాల అమావాస్య పండుగను ఉపవాస దీక్షతో నిర్వహించి తరువాత రోజున బడుగ పండుగను నిర్వహిస్తామని తెలిపారు.

# మాజీ సర్పంచ్ జ్ఞాపకార్థం అన్నదానం



**తాండూర్, ప్రజానావ:** మండలంలోని తాండూర్ మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ కొండు అంజిబాబు నాల్గో వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం కుటుంబీకులు తాండూర్ ఐబీ కేంద్రంలోని అండర్ బ్రిడ్జి వద్ద మంగళవారం అన్నదానం చేశారు. అందరి అభిమానంతో ప్రజల మన్నలతో సర్పంచ్‌గా గెలిచారని, ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించడం అందరికీ తీరని లోటని, అంజిబాబు ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ ప్రతి సంవత్సరం వర్ధంతి సందర్భంగా సామాజిక కార్యక్రమాలు చేస్తున్నట్టు కుటుంబీకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజిబాబు సతీమణి శ్రావణి, సోదరి కృష్ణవేణి, స్థానికులు దత్తు దొర, ఎలుక రామచందర్, పెరుక రాజన్న, గాదె సంతోష్, చింటూ, స్నేహితులు, కుటుంబ సభ్యులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ఆన్‌లైన్ బుకింగ్ ప్రారంభించండి



**తాండూర్, ప్రజానావ:** ఇసుక ఆన్‌లైన్ బుకింగ్ వెంటనే ప్రారరంభించాలని ఆర్ఐ అంజన్‌కుమార్‌కు తాండూర్ మండల భవన నిర్మాణ సంఘం నాయకులు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తాపీ కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ నాలుగేండ్లుగా ఆన్‌లైన్ ఇసుకతో తాపీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నామని, ప్రస్తుతం ఆన్‌లైన్ బుకింగ్ నిలిచిపోవడంతో మండలంలో దాదాపు వెయ్యి మంది భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోయి, రోడ్డున పడే అవకాశం ఉందన్నారు. జిల్లా ఉన్నతాధికారులు సకాలంలో స్పందించి, వెంటనే ఇసుక ఆన్‌లైన్ బుకింగ్ పునరుద్ధరించి, భవన నిర్మాణ కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మండల భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కొంక అశోక్, పూదరి మల్లేష్, వీ శ్రీనివాస్, అశోక్, కే భీమన్న, ఎండీ జాఫర్, కే తిరుపతి, పుప్పాల తిరుపతి, సాలిగామ పోశం, కిరిసింగే తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# నటన కోసం ఎలాంటి సాహసమైనా చేస్తా

ఐ చిత్రంలో గుడ్డివాడి పాత్ర కోసం అలాగే చేశా

నటుడు విక్రమ్ వెల్లడి

కథ, అందులోని పాత్ర కోసం తమని తాము మార్చుకునే, నటుల్లో విక్రమ్ ఒకరు. అంతేకాదు, కమర్షియల్ కథల కన్నా ప్రయోగాత్మక చిత్రాలకే ఆయన పెద్ద పీట వేస్తారు.అందుకే 'పితామగన్', 'కాశీ', 'అపరిచితుడు', ఐ'వంటి వైవిధ్య చిత్రాలు వచ్చాయి. ఇటీవల 'తంగలాన్'తో మరోసారి తన నట విశ్వరూపాన్ని నిరూపించారు. తాజాగా ఓ ఆంగ్ల మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అనేక ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. 2001లో వినయన్ దర్శకత్వంలో వచ్చిన 'కాశీ' మూవీ విక్రమ్‌కు మంచి పేరు తీసుకొచ్చింది. ఇందులో ఆయన అంధుడిగా నటించారు. ఉత్తమ నటుడిగానూ ఫిల్మ్‌ఫేర్ అవార్డును అందుకున్నారు. పాత్ర కోసం విపరీతమైన శారీరక మార్పులకు ప్రయత్నించడం వల్ల కొన్ని సమయాల్లో భయంకరమైన పరిస్థితులను ఎదుర్కొన్నట్లు తెలిపారు. ఈ మూవీ షూటింగ్ రోజులను గుర్తు చేసుకుంటూ 'సినిమాల్లో పాత్రకు అవసరమైనట్లు మారడం, నటించడమంటే నాకు ఇష్టం. ఇతరులతో పోలిస్తే, ఏదైనా ప్రత్యేకంగా చేయాలి. అది అందరూ చేసినట్లు ఉండకూడదు. నేను మందు తాగను, సిగరెట్ కాల్చను. కానీ, సినిమా పట్ల నాకున్న అభిరుచి నాకు విషం లాంటిది. నేను బాగా నటించాలని అనుకున్నప్పుడు అది మరింత ఎక్కువ విషంగా మారుతుంది. నేను 'కాశీ' (తెలుగులో శ్రీను, వాసంతి, లక్ష్మి) అనే మూవీ చేశా. అందులో నటించిన తర్వాత రెండు, మూడు నెలల పాటు నా కంటి చూపు మందగించింది. సరిగా చూడలేక పోయేవాడిని. ఎందుకంటే ఆ మూవీలో అంధుడిగా కనిపించడానికి కళ్లు పైకెత్తి చూడాల్సి వచ్చేది. ఆ ప్రభావం నా కంటి చూపుపై పడింది. మెల్లకన్ను వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరించారు' అంటూ కాశీ మూవీ పూర్తయిన తర్వాత తనకెదురైన పరిస్థితిని గుర్తు చేసుకున్నారు. విక్రమ్ కెరీర్‌లోనే భారీ అంచనాలతో విడుదలైన మూవీ 'ఐ' . శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం కోసం విక్రమ్ పెద్ద రిస్క్ చేశారట. దాని ఫలితంగా మరిన్ని క్లిష్ట పరిస్థితులు ఎదుర్కోవాల్సి వచ్చేదని, తృటిలో తప్పించుకున్నట్లు తెలిపారు. కర్ణాటకలోని కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ కార్మికుల జీవితాల ఆధారంగా దర్శకుడు పా.రంజిత్ దర్శకత్వంలో వచ్చిన చిత్రం 'తంగలాన్'. ఈ సినిమా కోసం విక్రమ్ ఎంతగానో శ్రమించారు. మాళవిక మోహనన్, పార్వతి తిరువోతు కీలక పాత్రలు పోషించారు. ఎన్నో అంచనాల మధ్య ఆగస్టు 15న ఇది విడుదలై దక్షిణాదిలో మంచి సక్సెస్ అందుకుంది. ఆగస్టు 30న హిందీలో ఈ సినిమా విడుదలైంది. ఇప్పటివరకూ ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్లకు పైగా వసూలుచేసింది.

# అందాల ఆరబోతలో మాళవిక

మాళవికా మోహనన్ ప్రస్తుతం సౌత్ ఇండియాలో వరుస భారీ సినిమాలతో దూసుకెళుతోంది. 2013లో తన మొదటి సినిమానే దుల్కర్ సల్మాన్ వంటి స్టార్‌తో నటించి వార్తల్లో నిలిచింది. ఆ తర్వాత తమిళంలో రజనీకాంత్ పేట, విజయ్ మాస్టర్, ధనుష్ మారన్ వంటి పెద్ద సినిమాలతో అగ్ర హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. ఇటీవల వచ్చిన విక్రమ్ తంగలాన్ సినిమాలో ఆరతిగా నటించి విమర్శకుల ప్రశంసలు సైతం పొందింది. ప్రస్తుతం ప్రభాస్ రాజాసాబ్ సినిమాతో తెలుగులోనూ ఎంట్రీ ఇవ్వబోతుంది. ఇదిలా ఉండగా ఈ ముద్దుగుమ్మ దాదాపు 7 సంవత్సరాల తర్వాత యుద్ర అనే హిందీ సినిమాతో బాలీవుడ్‌లో రీ ఎంట్రీ ఇవ్వబోతోంది. గల్లీబాయ్, గెహరియాన్ వంటి సినిమాలతో దేశ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న నటుడు సిద్దార్థ్ చతుర్వేది హీరోగా తెరకెక్కిన యుద్ర చిత్రంలో మాళవిక మోహనన్ కథానాయికగా నటించింది. సుమారు మూడేండ్ల క్రితం ప్రారంభించిన ఈ చిత్రం ఎట్టకేలకు అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకుని సెప్టెంబర్20న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో ఇటీవల ఈ మూవీ ట్రైలర్‌ను, సాతియా అంటూ సాగే ఓ రొమాంటిక్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. మాములుగానే బట్టల విషయంలో చాలా పొదుపును పాటిస్తూ.. అంతకుమించి అనేలా అందాలను ఆరబోసే ఈ సొగసరి ఈ యుద్ర మూవీలో ఓ రేంజ్‌లో రెచ్చిపోయింది. ఇప్పటికే రిలీజైన ట్రైలర్ చూస్తే ఈ విషయం ఇట్టే అర్ధమవుతోంది. అంతేకాదు ఇంటిమేట్ సన్నివేశాలలోనూ శృతిమించి నటించింది. ఈక్రమంలో తాజాగా విడుదల చేసిన సాతియా అంటూ సాగే వీడియో సాంగ్‌లో అమ్మడి గ్లామర్, అందాలు, ముద్దు సీన్లు చూసి ఆమె అభిమానులు, సినీ లవర్స్ షాక్ అవుతున్నారు. గతంలో ఏ మూవీలోనూ మాళవికను ఇంత ఘాటుగా చూసిందిలేదని, మరి ఇంతలా రెచ్చి పోయిందేంటని కామెంట్లు చేస్తున్నారు. ఆ క్లిప్పులను సోషల్ మీడియాలో తెగ షేర్ చేస్తున్నారు.మీరు ఇంతవరకు చూడలేదా ఇప్పుడే చూసి ఎంజాయ్ చేయండి మరి.






# ఆదిత్య 369 కోసం చిరంజీవి ప్రచారం

బాలకృష్ణతో కలిసి ఓ ఫ్యాక్షన్ మూవీ చేయాలని ఉందని అగ్ర కథానాయకుడు చిరంజీవి తన మనసులోని మాటను వెల్లడించిన సంగతి తెలిసిందే. చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టి బాలకృష్ణ 50ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జరిగిన ఈవెంట్‌కు చిరు, వెంకటేశ్ సహా పలువురు నటీనటులు, దర్శకులు హాజరై బాలయ్యకు శుభాకాంక్షలు తెలియజేశారు. 'ఇంద్ర', 'సమరసింహారెడ్డి' పాత్రలతో కథ సిద్ధం చేయాలని చిరంజీవి దర్శకులకు పిలుపునిచ్చారు. మరి అది ఎప్పుడు కార్యరూపం దాలుస్తుందో తెలియదు కానీ, ఒకప్పుడు బాలకృష్ణ సినిమా కోసం చిరు ప్రచారం చేశారు. తండ్రి నట వారసత్వం పుణికి పుచ్చుకున్న బాలకృష్ణ తన సినీ కెరీర్‌లో ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో అద్భుతమైన పాత్రల్లో నటించారు. అలాంటి చిత్రాల్లో 'ఆదిత్య 369' ఒకటి. ఈ సినిమా ప్రచార కార్యక్రమాల్లో చిరంజీవి పాల్గొని సందడి చేశారు. 'ఆదిత్య 369' రిలీజ్ అయిన తర్వాత ప్రచారం కల్పించడానికి, పిల్లలను, ఫ్యామిలీ ప్రేక్షకులను ఆకర్షించడానికి నిర్మాత దూరదర్శన్‌లో ప్రకటనలు ప్రసారం చేయాలని ప్లాన్ చేశారు. చిరంజీవితో ప్రచారం చేయిస్తే మంచి ఫలితాలు వస్తాయని భావించి ఆయన్ను రిక్వెస్ట్ చేశారట. నిర్మాత అడగ్గానే వెంటనే ఒప్పుకొన్న చిరంజీవి 'ఆదిత్య 369' సినిమా యాడ్స్‌లో నటించారు. ఈ యాడ్స్ దూరదర్శన్‌లో ప్రసారం అయి ఎక్కువ మంది ప్రేక్షకులు థియేటర్లకు రావడానికి తోడ్పడ్డాయి. బాలకృష్ణ నటన, ఇళయరాజా సంగీతం, సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వ ప్రతిభ, చిరు ప్రచారం సినిమాకు విజయాన్ని అందించాయి.



# మహిళలకు ఇది చీకటి కాలం

చట్టాలను మార్చాలంటున్న అనన్య పాండే

ఇది మహిళలకు చీకటి కాలమని బాలీవుడ్ నటి అనన్యపాండే అన్నారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల గురించి ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. గతంతో పోలిస్తే ఇప్పుడు నటీమణులు వారి సమస్యలను ధైర్యంగా చెప్పగలుగుతున్నారని అన్నారు. సమాజంలో జరుగుతున్న ప్రతీ విషయం గురించి మహిళలకు అవగాహన ఉండాలి. ప్రస్తుతం చాలా దారుణమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నాం. ఇది మహిళలకు చీకటి కాలం. ఈ దాడులను ఆపడం కోసం ఏం చేయాలో ఆలోచించాలి. మన చుట్టూ ఉండే పరిసరాలను గమనించుకుంటూ ప్రతి వ్యక్తిపైనా అవగాహన కలిగిఉండాలి. నేను ఇలాంటి పరిస్థితులపై ఎప్పటికప్పుడు చర్చిస్తూనే ఉంటాను. వాస్తవానికి చట్టాలను మార్చాల్సిన సమయం వచ్చింది. ఇది చాలా అవసరమైన నిర్ణయం. ప్రభుత్వం ఈ దిశగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు. ఇక ఇదే ఇంటర్వ్యూలో అనన్య 'లైగర్' గురించి ప్రస్తావించారు. సినిమాల్లోని సన్నివేశాలపై హీరోయిన్లు ధైర్యంగా వారి అభిప్రాయాన్ని తెలపాలని అనన్య అన్నారు. 'నాకు ఏదైనా స్క్రిప్ట్ చెప్పినప్పుడు అది బాగా లేదనిపిస్తే.. వెంటనే స్పందిస్తాను.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

# 10 వేల రన్స్

## చేయకపోతే సిగ్గుపడాలి



**ముంబై :** టీమిండియా స్టార్ విరాట్ కోహ్లీ కెరీర్ మొదట్లో తనతో జరిపిన సంభాషణను వెటరన్ స్పిన్నర్ హర్భజన్ సింగ్ తాజాగా గుర్తుచేసుకున్నాడు. టెస్ట్ క్రికెట్ అరంగేట్రంలో షార్ట్ బాల్‌లకు అవుట్ అయిన విరాట్ తీవ్ర నిరాశకు గురయ్యాడని, తాను సరిగ్గా బ్యాటింగ్ చేయలేనా? అనే అనుమానాలు పెంచుకున్నాడని తెలిపాడు. టెస్ట్ క్రికెట్‌లో పది వేల పరుగులు చేయకపోతే నువ్వు సిగ్గుపడాలని తాను కోహ్లీతో అన్నానని భజ్జి చెప్పుకొచ్చాడు. తరువార్ కోహ్లీ పోడ్‌కాస్ట్‌లో కోహ్లీకి సంబంధించిన పలు విషయాలను హర్భజన్ చెప్పాడు. 'విరాట్ కోహ్లీ కెరీర్ ఆరంభంలో జరిగిన ఒక సంఘటన నాకు ఇప్పటికీ గుర్తుంది. శ్రీలంకతో వన్డే సిరీస్ జరుగుతోంది. స్పిన్నర్ అజంతా మెండిస్ వికెట్లు తీస్తున్నాడు. ఆ సమయంలో క్రీజులోకి వచ్చిన కోహ్లీ.. హాఫ్ సెంచరీ చేశాడు. మ్యాచ్ అనంతరం నా వద్దకు వచ్చి పాజీ (అన్న) నేను ఎలా ఆడాను?' అని అడగ్గా.. బాగా ఆడావని చెప్పా. నేను ఔట్ కాకుండా మరిన్ని రన్స్ చేయాల్సిందన్నాడు. అతడి యాటిట్యూడ్ నాకు బాగా నచ్చింది' అని హర్భజన్ సింగ్ తెలిపాడు. 'విరాట్ కోహ్లీ టెస్ట్ అరంగేట్రం వెస్టిండీస్‌పై జరిగింది. విండీస్ పేసర్ ఫిడెల్ ఎడ్వర్డ్స్ రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ షార్ట్ బాల్‌తో కోహ్లీని అవుట్ చేశాడు. దీంతో విరాట్ తీవ్ర నిరాశకు గురయ్యాడు. నా వద్దకు వచ్చి మాట్లాడాడు. సరిగ్గా బ్యాటింగ్ చేయలేనా? అనే అనుమానాలు వ్యక్తం చేశాడు. టెస్ట్ క్రికెట్‌లో 10000 రన్స్ చేయకపోతే నువ్వు సిగ్గుపడాలని నేను అతడితో అన్నాను. నీకు టెస్టుల్లో 10 వేల రన్స్ చేయగలిగే సత్తా ఉంది, ఈ మార్క్ అందుకోకపోతే మాత్రం అది నీ తప్పే అని చెప్పా' అని హర్భజన్ పేర్కొన్నాడు. విరాట్ ఇప్పటివరకు 113 టెస్టుల్లో 8848 రన్స్ చేశాడు. ఇందులో 29 సెంచరీలు, 30 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.







# చరిత్ర సృష్టించిన బంగ్లాదేశ్

**రెండో టెస్టులో పాక్‌పై ఘన విజయం**

**రెండు మ్యాచుల టెస్టు సిరీస్ 2-0తో క్లీన్ స్వీప్**

**రావల్పిండి :** పాకిస్తాన్ గడ్డ పై బంగ్లాదేశ్ చరిత్ర సృష్టించింది. తొలిసారి సిరీస్ కైవసం చేసుకుంది. రావల్పిండి వేదికగా పాక్‌తో జరిగిన రెండో టెస్టు మ్యాచులో ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది. తద్వారా రెండు మ్యాచుల టెస్టు సిరీస్‌ను 2-0తో క్లీన్ స్వీప్ చేసింది. 185 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్‌లో బరిలోకి దిగిన బంగ్లాదేశ్ 56 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. బంగ్లా బ్యాటర్లలో జాకీర్ హసన్ (40), నజ్ముల్ హుస్సేన్ శాంటో(38), మోమినుల్ హక్ (34) లు రాణించారు. అంతకముందు ఓవర్‌నైట్ స్కోరు 42/0 తో ఐదో రోజు రెండో ఇన్నింగ్స్‌ను కొనసాగించిన బంగ్లాదేశ్‌కు ఆదిలోనే షాక్ తగిలింది. ఓపెనర్ జాకీర్ హసన్ ఓవర్‌నైట్ స్కోరుకు మరో 9 పరుగులు మాత్రమే జోడించి పెవిలియన్‌కు చేరుకున్నాడు. దీంతో బంగ్లాదేశ్ 50 పరుగుల వద్ద తొలి వికెట్ ను కోల్పోయింది. కొద్దిసేపటికే షాద్మాన్ ఇస్లాం (24) జట్టు స్కోరు 70 పరుగుల వద్ద రెండో వికెట్‌గా వెనుదిరిగాడు. ఈ దశలో కెప్టెన్ నజ్ముల్ హుస్సేన్ శాంటో, మోమినుల్ హక్ లు కుదురుగా ఆడారు. వీరిద్దరు నాలుగో వికెట్ కు 57 పరుగులు జోడించి జట్టును గెలుపు దిశగా తీసుకువెళ్లారు. జట్టు స్కోరు 127 వద్ద నజ్ముల్ హుస్సేన్ శాంటో, 157 పరుగుల వద్ద మోమినుల్ హక్ పెవిలియన్‌కు చేరుకున్నారు. వీరిద్దరు ఔటైనా కానీ బంగ్లాదేశ్‌కు ఎలాంటి చింతా లేకుండా పోయింది. సీనియర్ ఆటగాళ్లు ముష్ఫికర్ రహీమ్ (22 నాటౌట్), షకీబ్ అల్ హసన్ (21 నాటౌట్) లు మరో వికెట్ పడకుండా జట్టును గెలిపించారు.

**మ్యాచ్ స్కోర్లు :**

| | |
|---|---|
| పాకిస్తాన్ తొలి ఇన్నింగ్స్ | :274 |
| బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్ | :262 |
| పాకిస్తాన్ రెండో ఇన్నింగ్స్ | :172 |
| బంగ్లాదేశ్ రెండో ఇన్నింగ్స్ | :185/4 |



## తప్పించాలనే ఆలోచన

# మరోసారి రాకుండా చేశా..

**ముంబై :** వన్డే ప్రపంచకప్ 2023లో భారత జట్టు ఫైనల్‌కు చేరడంలో సీనియర్ పేసర్ మహ్మద్ షమీ కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. 7 మ్యాచ్‌ల్లోనే 24 వికెట్లు పడగొట్టి.. మెగా టోర్నీలో అత్యధిక వికెట్లు పడగొట్టిన వీరుడిగా నిలిచాడు. అయితే టోర్నీ ఆరంభ మ్యాచ్‌ల్లో షమీకి తుది జట్టులో అవకాశం దక్కలేదు. హార్దిక్ పాండ్యా గాయపడిన తర్వాత ఛాన్స్ వచ్చింది. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని.. తానెంత విలువైన ఆటగాడో నిరూపించుకున్నాడు. ఇటీవల ఓ క్రికెట్ అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న షమీ.. ఆరంభ మ్యాచ్‌ల్లో తుది జట్టులో చోటు దక్కకపోవడంపై ఫన్నీ కామెంట్స్ చేశాడు. వన్డే ప్రపంచకప్ 2023లో తుది జట్టు నుంచి తప్పించినప్పుడు ఎలా ఫీలయ్యారు అనే ప్రశ్న మహ్మద్ షమీకి ఎదురైంది. '2023లో కాదు 2015, 2019 ప్రపంచకప్‌లోనూ ఇలానే జరిగింది. నాకు అవకాశం రాగానే మంచి ప్రదర్శన చేసి.. మరోసారి నన్ను తుది జట్టు నుంచి తప్పించాలనే ఆలోచన టీమ్ మేనేజ్‌మెంట్‌కు రాకుండా చేశా. కష్టపడితే ఫలితం అదే వస్తుంది. తుది జట్టులో ఛాన్స్ దక్కకపోతే బెంచ్‌కు పరిమితమై.. మైదానంలోని ఆటగాళ్లకు నీళ్లు మాత్రమే ఇవ్వగలను. అందుకే అవకాశం వచ్చినప్పుడే సద్వినియోగం చేసుకోవాలి' అని షమీ చెప్పుకొచ్చాడు. వన్డే ప్రపంచకప్ 2023 అనంతరం గాయానికి శస్త్రచికిత్స చేయించుకున్న మహ్మద్ షమీ.. కొన్ని నెలలుగా భారత జట్టుకు దూరంగా ఉన్నాడు. ప్రస్తుతం కోలుకున్న అతడు బీసీసీఐ వైద్యుల సమక్షంలో ప్రాక్టీస్ చేస్తున్నాడు. సెప్టెంబరు 19 నుంచి బంగ్లాదేశ్‌తో జరగనున్న రెండు టెస్టుల సిరీస్‌లో పునరాగమనం చేయాలని చూస్తున్నాడు. జస్ప్రీత్ బుమ్రాకు విశ్రాంతిని ఇవ్వనున్న నేపథ్యంలో షమీ కీలకంగా మారనున్నాడు.

Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. TELTEL02116